/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

అమరావతి
ఆదివారం
24-09-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 261
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

భాద్రపద మాసం, ఆదివారం, తిథి : నవమి ఉ.10.23 వరకు, నక్షత్రం: పూర్వాషాఢ, మ:01.41 వరకు, వర్జ్యం: సా.09.06-10.35 వరకు, దుర్ముహూర్తం: సా.04.31-05.19 వరకు, రాహుకాలం: మ.04.37-06.07 వరకు



జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల

## అభిప్రాయలను స్వీకరిస్తాం

పార్టీలు, లా కమిషన్ అభిప్రాయలు తీసుకుంటాం

మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ వెల్లడి

జమిలి కమిటీ తొలి భేటీలో కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23 :** జమిలి ఎన్నికలపై ఏర్పాటైన కమిటీ తొలి సమావేశంలోనే కీలక నిర్ణయాలు తీసుకుంది. గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల అభిప్రాయలను స్వీకరిస్తామని చెప్పింది. దీంతో పాటు లా కమిషన్ సలహాలను సైతం తీసుకుంటామని స్పష్టం చేసింది. మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ అధ్యక్షతన ఏర్పాటైన కమిటీ.. శనివారం తొలిసారిగా సమావేశమైంది. ప్రముఖ న్యాయవాది హరీశ్ సాల్వే వర్చువల్‌గా హాజరు కాగా.. కాంగ్రెస్ నేత అధీర్ రంజన్ చౌదరి హాజరు కాలేదని ..మిగతా 2లో

## కొత్త పార్లమెంట్ మోడీ మల్టీప్లెక్స్

చట్టసభల్లో చర్చలు కనుమరుగైనట్టుగా అనిపిస్తోంది

కాంగ్రెస్ నేత జైరాం రమేశ్

ఇది భారతీయులను అవమానించడమే

జైరాం రమేశ్ విమర్శలకు బీజేపీ కౌంటర్

అది రాష్ట్రపతిని అవమానించడమే..

కాంగ్రెస్ అలాంటిది కాదు

బీజేపీపై ఖర్గే ఫైర్





**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23 :** నూతన పార్లమెంట్ మోడీ మల్టీప్లెక్స్ అని కాంగ్రెస్ విమర్శించింది. నూతన భవనంలో చర్చలు కనుమరుగయ్యాయని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ ట్విటర్ వేదికగా ఆరోపించారు. కొత్త పార్లమెంట్‌లో నాలుగు రోజుల పాటు జరిగిన సమావేశాలను ప్రస్తావిస్తూ ఆయన చేసిన ఈ వ్యాఖ్యలకు బీజేపీ గట్టి కౌంటర్ ఇచ్చింది. 'నూతన పార్లమెంట్ మోడీ మల్టీప్లెక్స్ లేదా మారియట్. కొత్త భవనంలో నాలుగు రోజుల పాటు జరిగిన సమావేశాల్లో చాలా విషయాలను గమనించా. ఈ భవనం ప్రధాని మోడీ లక్ష్యాలను చాలా బాగా అర్థం చేసుకోగలిగింది. చట్టసభల్లో చర్చలు కనుమరుగైనట్టుగా ..మిగతా 2లో



కులగణన అంటే

## మోడీకి భయం

ఓబీసీలను అవమానపర్చవద్దు

వారిని మోసగించవద్దు

ఓబీసీ మహిళలకు కూడా లబ్ధి చేకూరాలని కోరుతున్నాం

రాహుల్ గాంధీ 2




## డే 1 ముగిసిన విచారణ

### సీఐడీ విచారణ.. కస్టడిలో చంద్రబాబు

చంద్రబాబును తొలిరోజు విచారించిన సీఐడీ

రాజమండ్రి సెంట్రల్ జైలులో ప్రశ్నించిన అధికారులు

6 గంటల పాటు సుదీర్ఘ విచారణ

భోజనానికి గంట సమయం, 4 సార్లు బ్రేక్ ఇచ్చిన సీఐడీ

చంద్రబాబు స్టేట్‌మెంట్ రికార్డు చేసిన అధికారులు

పలువురి ప్రమేయంపై అధికారుల ఆరా

న్యాయవాదుల సమక్షంలో ప్రశ్నించిన అధికారులు

నేడు కూడా చంద్రబాబును ప్రశ్నించనున్న సీఐడీ

**అమరావతి, సెప్టెంబర్ 23 (మనం న్యూస్):** తొలి రోజు తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబు విచారణ ముగిసింది. ఇద్దరు లాయర్ల సమక్షంలోనే.. లోకేష్, కిలారి రాజేష్, పీఏ శ్రీనివాస్ పాత్రపై చంద్రబాబును సీఐడీ అధికారులు ఆరా తీశారు. ఉదయం పదిగంటలకు మొదలైన విచారణ ప్రారంభమై సాయంత్రం 5 గంటలకు ముగిసింది. తొలి సెషన్‌లో 3 గంటలకు పైగా సీఐడీ అధికారులు ప్రశ్నలు వేశారు. ప్రతి గంటకు ఇద్దరు చొప్పున సీఐడీ అధికారులు చంద్రబాబును విచారించారు. మధ్యాహ్నం ఒంటి గంట ..మిగతా 2లో

### థర్డ్ డిగ్రీ ప్రయోగించరాదు : ఏసీబీ

ప్రస్తుతం జ్యుడిషియల్ రిమాండులో ఉన్న చంద్రబాబును రాజమహేంద్రవరం కేంద్ర కారాగారం ప్రాంగణంలోనే విచారించాలని కోర్టు సూచించింది. శని, ఆదివారాలు ఉదయం 9.30 నుంచి సాయంత్రం 5 గంటల మధ్యే విచారించాలని, గంటకోసారి అయిదు నిమిషాల విరామమిచ్చి న్యాయవాదిని సంప్రదించుకునేందుకు అవకాశమివ్వాలని పేర్కొంది. ఈ మేరకు ఏసీబీ న్యాయస్థానం న్యాయాధికారి హిమబిందు ఆదేశాలిచ్చారు. చంద్రబాబుపై థర్డ్ డిగ్రీ ప్రయోగించరాదని, ఎలాంటి తీవ్రమైన చర్యలు తీసుకోవద్దని స్పష్టం చేశారు. కస్టడీకి తీసుకునే ముందు, కస్టడీ ముగిసిన తర్వాత ఆయనకు తప్పనిసరిగా వైద్యపరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. విచారణను సీఐడీకి చెందిన వీడియోగ్రాఫర్తో మాత్రమే రికార్డు చేయించాలని, ఆ వీడియో మొత్తాన్ని సీల్డ్‌కవర్‌లో న్యాయస్థానానికి సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్న విషయం తెలిసిందే.

### హైకోర్టు ఉత్తర్వులపై సుప్రీంను ఆశ్రయించిన చంద్రబాబు 2



## క్రీడాకారులకు ఇది ఎంతో ప్రయోజనం

రూ.450 కోట్ల వ్యయంతో

30 ఎకరాల విస్తీర్ణంలో ప్రాజెక్టు నిర్మాణం

కాశీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం

'మహదేవ్ 'కు అంకితం : ప్రధాని మోడీ

వివరాలు.. 2లో






## అటల్ అవాసీయ విద్యాలయాస్ స్కూళ్లు ప్రారంభం

అనాధ పిల్లల కోసం 16 స్కూళ్లను ప్రారంభించిన ప్రధాని

కార్మికుల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం



భారత్‌ను రెచ్చగొట్టడం

## మా ఉద్దేశం కాదు

ఖలిస్థానీ నేత హత్య వెనుక భారత్ ఏజెంట్ల పాత్ర..

ఆ విషయాన్ని భారత్‌కు అప్పుడే చెప్పాం

భారత్ మాకు సహకరిస్తారని ఆశిస్తున్నాం

కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో కీలక వ్యాఖ్యలు 2



ఖలిస్థానీ తీవ్రవాది

## ఆస్తులు సీజ్

కెనడాలోని హిందువులకు వార్నింగ్ ఇచ్చిన వేర్పాటు వాది

గుర్‌పత్వంత్ సింగ్ పన్నూకు షాక్ ఇచ్చిన భారత్

ప్రస్తుత పరిణామం మరింత బలం చేకూరుస్తోంది: ఎన్ఐఏ 2

### మంచిమాట

నీవు బ్రతికుండేది కేవలం ఈ రోజు మాత్రమే అన్నట్లు..
నీ కర్తవ్యాన్ని నిర్వహించు
ఫలితాన్ని మాత్రం భగవంతునికి వదిలివేయి అప్పుడు
ప్రపంచంలోని ఏ బాధా మీ దరి చేరదు !!

శుభోదయం

విద్యార్థులు ఐరాసకి వెళ్లడం

## మనకే గర్వకారణం

టెన్త్ ఫలితాల్లో టాపర్స్‌గా నిలిచిన ప్రభుత్వ విద్యార్థులే ఐక్యరాజ్యసమితికి వెళ్లారు

డిసెంబర్ 21న 8వ తరగతి విద్యార్థులకు ఉచిత ట్యాబ్‌ల పంపిణీ

8,9,10 తరగతుల మ్యాథ్స్, సైన్స్ పాఠ్యాంశ పుస్తకాల మార్పుపై ఆలోచన

టీచర్ పోస్టుల ఖాళీల భర్తీపై త్వరలోనే చర్చించి నిర్ణయం

అవినీతికి తావు లేకుండా.. చిత్తశుద్ధితో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోంది

విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ



**విజయవాడ, సెప్టెంబర్ 23 (మనం న్యూస్):** పదో తరగతి ఫలితాల్లో టాపర్స్‌గా నిలిచిన ప్రభుత్వ విద్యార్థులే ఐక్యరాజ్యసమితికి వెళ్లడం జరిగిందని.. ఇది రాష్ట్రానికే గర్వకారణమని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు మంత్రి క్యాంపు కార్యాలయంలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులను ప్రోత్సహించడం మానేసి నిరుత్సాహపరిస్తే ..మిగతా 2లో

## ఈ వ్యవహారంలో కేంద్ర ప్రమేయం ఎక్కడ

బాబుపై కేసు పెట్టింది రాష్ట్ర ప్రభుత్వం..

విచారణ చేస్తున్నది సీఐడీ..

బాబు అరెస్ట్‌పై పురంధేశ్వరి ఆసక్తికర వ్యాఖ్యలు



**అమరావతి, సెప్టెంబర్23 (మనం న్యూస్):** బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటు పురంధేశ్వరి ఆసక్తికర వ్యాఖ్యలుచేశారు. విశాఖలో మీడియాతో మాట్లాడిన ఆమె.. చంద్రబాబుపై కేసు పెట్టింది రాష్ట్ర ప్రభుత్వం, విచారణ చేస్తున్నది సీఐడీ.. అసలు ఈ వ్యవహారంలో కేంద్ర ప్రమేయం ఎక్కడ ఉంటుంది.. అని ప్రశ్నించారు.. ఇక, తెలుగుదేశం పార్టీ, భారతీయ ..మిగతా 2లో



## అట్టహాసంగా ఆసియా క్రీడలు ప్రారంభం

వివరాలు.. స్పోర్ట్స్‌లో

## స్వర్ణరథంపై గోవిందుడు

ఉదయం హనుమంత వాహనంపై వేంకటాద్రిరామునిగా శ్రీ మలయప్పస్వామి

స్వర్ణరథానికి కల్యాణ కట్ట నుంచి తెప్పించిన బంగారు గొలుసుతో అలంకరణ

రాత్రికి గజవాహనంలో స్వామివారు దర్శనం 2



## కొత్త పార్లమెంట్ మోడీ మల్టీప్లెక్స్

(మొదటిపేజీ తరువాయి)

అనిపిస్తోంది. పార్లమెంట్ ఆవరణలో కూడా ఇదే కొనసాగుతోంది. రాజ్యాంగంలో ఎలాంటి సవరణలు చేయకుండానే ప్రధాని విజయం సాధించారు. అని విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా ఆయన పాత పార్లమెంట్‌ను గుర్తు చేసుకున్నారు. పాత పార్లమెంట్‌లో ప్రతిసభ్యుడితో చర్చలు జరిపే అవకాశం ఉండేదని అన్నారు. ప్రస్తుతం సభ్యులను చూసేందుకు బైనాక్యులర్ అవసరం ఉంటుందేమో అంటూ కేంద్రంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఇవి సమావేశాలను చర్చలను బలహీన పరుస్తాయని ఆరోపించారు. గతంలో సెంట్రల్‌హాల్, కారిడార్లలో నడిచేందుకు వీలుండేదని, ఇక్కడ చాలా ఇరుకుగా ఉన్నట్టు అనిపిస్తోందని అన్నారు. మళ్లీ పాత పార్లమెంట్ వెళ్లేందుకు ఎదురుచూస్తుంటాను అని జైంరామ్ రమేశ్ అన్నారు.

**ఇది భారతీయులను అవమానించడమే : బీజేపీ**

జైరాం రమేశ్ చేసిన వ్యాఖ్యలను బీజేపీ తీవ్రంగా ఖండించింది. ఈ అంశంపై బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా స్పందించారు. 'కాంగ్రెస్ పాటించే అత్యల్ప ప్రమాణాల్లో ఇదీ ఒకటి. ఈ చర్య ద్వారా కాంగ్రెస్ 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలను అవమానిస్తోంది. పార్లమెంట్‌కు వ్యతిరేకంగా మాట్లాడడం ఆ పార్టీకి ఇది మొదటిసారి కాదు. గతం లోనూ ఈ విధంగా మాట్లాడి విమర్శల పాలైంది' అని కాంగ్రెస్‌కు కౌంటర్ ఇచ్చారు.

**అది రాష్ట్రపతిని అవమానించడమే.. : ఖర్గే**

పార్లమెంట్ కొత్త భవన ప్రారంభోత్సవానికి కేంద్రం.. రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఆహ్వానించకపోవడంపై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శలు గుప్పించారు. సినీ తారలను ఆహ్వానించిన బీజేపీ ప్రభుత్వం.. రాష్ట్రపతిని విస్మరించడం ఆ హోదాను.. ఆ హోదాలో ఉన్న ఆమెను అవమానించినట్లేనని మండిపడ్డారు. శనివారం రాజస్థాన్ జైపూర్లో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన భవనం శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఓ కార్యక్రమంలో ఖర్గేతో పాటు రాహుల్ గాంధీ కూడా పాల్గొన్నారు. ఈ ఈవెంట్లో ఖర్గే మాట్లాడుతూ.. ''భారత రాజ్యాంగాన్ని అనుసరించి.. అత్యున్నత హోదాలో ఉన్న ఓ వ్యక్తిని ఇలా అవమానించడం దారుణం. పార్లమెంట్ ప్రారంభం అయితే రాష్ట్రపతిని ఆహ్వానించకుండా.. సినీ తారలను ఆహ్వానిస్తారా. ఇది రాష్ట్రపతిని అవమానించడమే. కాంగ్రెస్లో అన్ని కమ్యూనిటీలకు ప్రాధాన్యం ఉంటుంది. కానీ, బీజేపీ ఎవరినీ దగ్గరకు రానివ్వదు అని ఖర్గే అన్నారు. అంతేకాదు.. గతంలో రామ్ నాథ్ కోవింద్ను సైతం పార్లమెంట్ భవన శంకుస్థాపన కార్యక్రమానికి బీజేపీ ఆహ్వానించలేదనే విషయాన్ని ఖర్గే ప్రస్తావించారు. అది అంటరానితనమే అవుతుందన్నారు. ఒకవేళ అంటరాని వాడిగా భావించే వ్యక్తితో శంకుస్థాపన జరిపించినా.. సహజనంగానే వాళ్లు గంగాజలంతో శుద్ధి కార్యక్రమం నిర్వహించేవాళ్లేమో అని ఖర్గే బీజేపీని ఉద్దేశించి ఎద్దేవా చేశారు. మహిళలకు రిజర్వేషన్లు కల్పించే ఉద్దేశం బీజేపీ ప్రభుత్వానికి లేనేలేదని ఖర్గే అన్నారు. కేవలం ఇండియా కూటమికి భయపడే రిజర్వేషన్ అంశం.. అదీ ఎన్నికల ముందర బీజేపీ తెచ్చిందని విమర్శించారాయన.

## ఖలిస్థానీ తీవ్రవాది ఆస్తులు సీజ్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23 : కెనడా-భారత్‌లో మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నవేళ.. కెనడాలోని హిందువులకు వార్నింగ్ ఇచ్చిన వేర్పాటు వాది గుర్‌పత్వంత్ సింగ్ పన్నూకు భారత ప్రభుత్వం షాక్ ఇచ్చింది. పంజాబ్‌లోని అతడి ఇల్లు, భూమిని జాతీయ దర్యాప్తు సంస్థ స్వాధీనం చేసుకుంది. అమృత్‌సర్ శివారులోని పన్నూ పూర్వీకుల గ్రామమైన ఖాంకోట్లో ఉన్న దాదాపు ఆరు ఎకరాల భూమిని, చండీగఢ్‌లోని ఇంటిని దర్యాప్తు సంస్థ స్వాధీనం చేసుకుంది. ప్రస్తుత చర్యతో అతడు తన ఆస్తులపై హక్కుల్ని కోల్పోయాడు. ప్రస్తుతం వాటిని ప్రభుత్వ ఆస్తులుగా పరిగణిస్తారు. 2020లో దర్యాప్తు సంస్థలు అతడి ఆస్తుల్ని అటాచ్ చేశాయి. అతడు విక్రయించడానికి వీల్లేదని దానర్థం. వివిధ దేశాల నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తోన్న వేర్పాటువాద సంస్థలపై తీసుకుంటోన్న చర్యలకు ప్రస్తుత పరిణామం మరింత బలం చేకూరుస్తోందని ఎన్ఐఎ తన ప్రకటనలో పేర్కొంది. సిఖ్ ఫర్జస్టిస్ (ఎస్ఎఫ్‌జే) అనే వేర్పాటు వాద సంస్థను భారత్ 2019లోనే నిషేధించింది. 2007లో ఈ సంస్థను స్థాపించగా, వ్యవస్థాపకుల్లో గురుపత్వంత్ సింగ్ పన్ను కూడా ఒకడు. చట్టవ్యతిరేక కార్యకలాపాల చట్టం కింద భారత ప్రభుత్వం అతడిని 2020లో ఉగ్రవాదిగా ప్రకటించింది. తాజాగా కెనడాలో జరుగుతోన్న పరిణామాలపై పన్నూ స్పందించారు. కెనడా ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఇండో కెనడియన్ హిందువులు వ్యవహరిస్తున్నారని ఆరోపించిన అతడు, అటువంటి వారు తిరిగి భారత్ వెళ్లిపోవాలని బెదిరించాడు. పన్నూ బెదిరింపులపై కెనడాలో హిందూ వర్గాలు ఆందోళన వ్యక్తం చేశాయి.

## అభిప్రాయలను స్వీకరిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

కమిటీ ఓ ప్రకటనను విడుదల చేసింది. కార్యాచరణ ప్రణాళికలు, అధికారిక సంప్రదింపులు ఎలా జరపాలన్న అంశాలపై కమిటీ చర్చించింది. కేంద్రం నిర్దేశించిన పనులకు పేపర్ వర్క్ తయారు చేయడం, అవసరమైన విషయాలపై లోతైన పరిశోధనలు చేయడంపై చర్చలు జరిగినట్లు తెలిసింది. కమిటీలో కాంగ్రెస్ అధీర్ రంజన్ చౌదరి పేరును కేంద్రం సిఫార్సు చేసినా.. తాను ఉండబోనని ఆయన చెప్పారు. కమిటీ స్వతంత్రంగా కాక.. కేంద్రం చెప్పినట్లే వింటుందని అనుమానం వ్యక్తం చేశారు. జమిలి ఎన్నికల సాధ్యానికి అవసరమయ్యే రాజ్యాంగ సవరణలు, వాటికి రాష్ట్రాల అంగీకారం అవసరమా.. ఒకేసారి ఎన్నికల నిర్వహణ సాధ్యం కాకపోతే.. కాలవ్యవధులపై సిఫార్సులు వంటి పనులను కేంద్రం.. కమిటీకి నిర్దేశించింది. వీటితోపాటు జమిలి ఎన్నికలకు పెద్దమొత్తంలో అవసరమయ్యే ఎన్నికల పరికరాలపై నివేదిక ఇవ్వాలని సూచించింది. 1952 నుంచి కొన్నేళ్లు ఒకేసారి దేశమంతా ఎన్నికలు నిర్వహించి మధ్యలో ఆ పద్ధతి మారడాన్ని తెలుసుకున్న కేంద్రం.. అలాంటిది మళ్లీ పునరావతం కాకుండా ఏం చేయాలో చెప్పాలని కమిటీకి సూచించింది. 'ఒకే దేశం- ఒకే ఎన్నికలు' నిర్వహణ సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు .. మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతత్వంలో ఎనిమిది మంది నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది కేంద్రం. ఈ కమిటీలో అధికార, ప్రతిపక్ష నేతలతో పాటు.. శాసన, న్యాయ, ఆర్థిక నిపుణులకు స్థానం కల్పించింది. రామ్ నాథ్ కోవింద్‌తో పాటు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కాంగ్రెస్ ఎంపీ అధీర్ రంజన్ చౌదరి, రాజ్యసభ మాజీ ప్రతిపక్ష నేత గులాం నబీ ఆజాద్, 15వ ఆర్థిక సంఘం మాజీ ఛైర్మన్ ఎన్ కే సింగ్, సీనియర్ అడ్వొకేట్ హరీశ్ సాల్వే, లోక్ సభ మాజీ సెక్రటరీ జనరల్ డాక్టర్ సుభాశ్ సీ కశ్యప్, మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్ సంజయ్ కొఠారి ఉన్నారు.

# క్రీడాకారులకు ఇది ఎంతో ప్రయోజనం

లక్నో, సెప్టెంబర్ 23 : ప్రధాని నరేంద్రమోడీ తన సొంత నియోజకవర్గమైన ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియానికి శనివారం శంకుస్థాపన చేశారు. మహదేవుని నగరంలో శివతత్వం ఉట్టిపడే డిజైన్తో నిర్మిస్తున్న ఈ స్టేడియాన్ని మహదేవునికే అంకితం చేయనున్నట్టు మోడీ ఈ సందర్భంగా ప్రకటించారు. కాశీలోని అంతర్జాతీయ స్టేడియం నిర్మాణంతో స్థానిక క్రీడాకారులకు ఎంతో ప్రయోనం చేకూరుతుందన్నారు. పూర్వాంచల్ ప్రాంతానికి ఈ స్టేడియం తలమానికమని పేర్కొన్నారు. ఈరోజు నుంచి ఆసియన్ గేమ్స్ ప్రారంభమవుతున్నాయని, ఈ క్రీడల్లో భారతదేశం సాధిస్తున్న విజయాలు క్రీడల పట్ల మన దృక్కోణం మారుతోందనడానికి సాక్షంగా నిలుస్తోందన్నారు. క్రీడాకారులకు ప్రతిస్థాయి లోనూ ప్రభుత్వం తోడ్పాటునందిస్తోందని తెలిపారు. అలాంటి ప్రభుత్వ పథకాల్లో టీఓపీఎస్ ఒకటని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ప్రముఖ క్రీడాకారుడు సచిన్ టెండూల్కర్, సునీల్ గవాస్కర్, రవిశాస్త్రి, మదన్లాల్, దిలీప్ వెంగ్సర్కార్, బీసీసీఐ ప్రెసిడెంట్ రోజర్ బిన్నీ, వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా, సెక్రటరీ జే తదితరులు పాల్గొన్నారు.

**రూ.450 కోట్లతో స్టేడియం**

ఇదిలా ఉండగా ఈ స్టేడియాన్ని కాశీవిశ్వేశ్వరుని స్ఫూర్తితో డిజైన్ చేస్తున్నారు. అర్ధచంద్రాకారం తరహాలో రూఫ్ కవర్, త్రిశూలం తరహాలో ఫ్లడ్లైట్లు, ఘాట్ మెట్ల తరహా సీటింగ్ ఏర్పాట్లు వంటివి ఉండబోతున్నాయి. 30,000మంది ప్రేక్షకులు కూర్చునేందుకు అవకాశం ఉన్న ఈ స్టేడియాన్ని 30 నెలల్లో పూర్తి చేయనున్నారు. రూ.450 కోట్ల వ్యయంతో 30 ఎకరాల విస్తీర్ణంలో ప్రాజెక్టు నిర్మాణం కానుంది. భూమి సేకరణ కోసం యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం రూ.121 కోట్ల వెచ్చించింది. బీసీసీఐ రూ. 331 కోట్లు ఈ ప్రాజెక్టుకు ఖర్చు చేయనుంది

## అటల్ అవాసీయ విద్యాలయాస్ స్కూళ్లు ప్రారంభం

వారణాసి, సెప్టెంబర్ 23 : ఉత్తరప్రదేశ్‌లో కొవిడ్ మహమ్మారి ప్రభావంతో అనాధలైన కార్మికుల పిల్లల కోసం నిర్మించిన 16 రెసిడెన్షియల్ స్కూళ్లకు ప్రధాని మోడీ శనివారం ప్రారంభోత్సవం చేశారు. కార్మికుల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలన్న లక్ష్యంతో అటల్ అవాసీయ విద్యాలయాస్ పేరున దాదాపు రూ.1,115 కోట్లతో ఈ స్కూళ్లను నిర్మించారు. ఈ రెసిడెన్షియల్ స్కూళ్లను జాతికి అంకితం చేసే ముందు ప్రధాని మోడీ కొంతమంది విద్యార్థులతో కలిసి ముచ్చటించారు. ఒక్కో పాఠశాలలో దాదాపు వెయ్యిమంది విద్యార్థులకు వసతి కల్పిస్తారు. ఒక్కో స్కూలును 10 నుంచి 15 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించారు. తరగతిగదులు, ఆటస్థలం, రిక్రియేషన్ ప్రాంతాలు, మినీ ఆడిటోరియం, హాస్టల్ కాంప్లెక్సు, మెస్ సౌకర్యం తోపాటు సిబ్బందికి నివాసాలు కూడా ఏర్పాటయ్యాయి.

# విద్యార్థులు ఐరాసకి వెళ్లడం మనకే గర్వకారణం

(మొదటిపేజీ తరువాయి)

వారితో పాటు తల్లిదండ్రుల మనోభావాలు కూడా దెబ్బతింటాయని హితవు పలికారు. దీనిపై కూడా రాద్ధాంతం చేయడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో చేపట్టిన విప్లవాత్మక సంస్కరణలు, మార్పులతో ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో విద్యా ప్రమాణాలు పెరిగాయని అధునాతన వసతులు, డిజిటల్ విద్యా బోధన తదితర అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని తద్వారా మెరుగైన విద్యార్థులుగా తీర్చిదిద్ది ప్రపంచంతో పోటీ పడేలా చేస్తోందన్నారు. డిసెంబర్ 21న 8వ తరగతి విద్యార్థులకు ఉచిత ట్యాబ్లు పంపిణీ చేపడతామని స్పష్టం చేశారు. 8,9,10 తరగతుల మ్యాథ్స్, సైన్స్ పాఠ్యాంశ పుస్తకాల మార్పుపై ఆలోచన చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో అవసరమైన మేరకు టీచర్ పోస్టులు భర్తీ చేస్తున్నామని, సబ్జెక్ట్ టీచర్ కాన్సెప్ట్ కు అనుగుణంగా నియామకాలు చేపడుతున్నామన్నారు. ఈ నేపథ్యంలో టీచర్ పోస్టుల ఖాళీల భర్తీపై కూడా త్వరలోనే చర్చించి నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడా అవినీతికి తావు లేకుండా.. చిత్తశుద్ధితో పని చేస్తోందని.. ఎక్కడా, ఏ అవకతవకలు జరిగినట్లు తెలిసినా, ఏ మాత్రం నిర్లక్ష్యం చూపకుండా తగిన చర్యలు తీసుకుం టున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి కార్యక్రమాలపై చర్యలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. సీమెన్స్ కంపెనీ గుజరాత్లో ఒప్పందం చేసుకుని, స్కిల్ డెవలప్మెంట్ యాక్టివిటీ చేసిందని, అందుకు చాలా తక్కువ పెట్టుబడి పెట్టారన్నారు. అక్కడ సాఫ్ట్ వేర్ ఇచ్చి పిల్లలకు శిక్షణ కూడా ఇచ్చారని చెప్పారు. సీపీఎస్ విధానంతో ప్రభుత్వంపై ఆర్థిక భారం ఎక్కువ అవుతుందన్న నేపథ్యంలో కేంద్రం కూడా ఒప్పుకోవడం లేదు కాబట్టి జీపీఎస్ తీసుకురావడం జరిగిందన్నారు. ఉద్యోగులందరూ దీనిపై సహృదయంతో ఆలోచన చేసి ప్రభుత్వానికి సహకరించాలని మంత్రి బొత్స సత్యనారాయణ కోరారు.

# విజయదశమికే విశాఖ నుంచి పాలన..

- సీఎంవో ఏర్పాటుకు దశలవారీగా చర్యలు
- విశాఖ రాజధాని అంశాన్ని ప్రజలందరూ స్వాగతిస్తున్నారు : వైవీ సుబ్బారెడ్డి

విశాఖపట్నం, సెప్టెంబర్ 23 (మనం న్యూస్): విశాఖ రాజధాని అంశాన్ని ప్రజలందరూ స్వాగతిస్తున్నారని వైఎస్సార్సీపీ నేత వైవీ సుబ్బారెడ్డి అన్నారు. రాజధాని అంశానికి ఎవరు సహకరించినా స్వాగతిస్తామని తెలిపారాయన. విశాఖ రాజధాని జాయింట్ యాక్షన్ కమిటీ నిర్వహించిన భేటీకి శనివారం మంత్రి గుడివాడ అమర్నాథ్‌తో కలిసి హాజరయ్యారు వైవీ సుబ్బారెడ్డి. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. విశాఖలో సీఎం కార్యాలయం ఏర్పాటుకు అవసరమైన చర్యలు దశలవారీగా చేపడతాం. విజయదశమి నుంచి పాలనకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై ఇప్పటికే కమిటీ వేయడం జరిగిందని తెలిపారు. అలాగే.. అక్టోబర్ 15న విశాఖ రాజధానిని స్వాగతిస్తూ భారీ కార్యక్రమం చేపట్టే యోచనలోఉన్నట్లు తెలిపారాయన. ''విశాఖ వందనం'' పేరుతో అన్ని వర్గాల ప్రజలతో కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. అన్ని సమకూర్చుకున్న తర్వాతే విజయదశమి నుంచి విశాఖ నుంచి సీఎం జగన్ పాలనా ముహూర్తం ఖరారైందని వైవీ సుబ్బారెడ్డి స్పష్టం చేశారు.

**సీఎస్ కీలక వ్యాఖ్యలు**

అంతకుముందు వీఎంఆర్డీలో చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి కీలక సమావేశం నిర్వహించారు. రాజధాని బిల్డింగ్ల ఎంపిక, సన్నద్ధతపై సీఎస్ చర్చించారు. విశాఖలో రాజధాని ఏర్పాట్లపై అనంతరం ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రాక కోసం విశాఖలో జరిగే మౌలిక సదుపాయాలు, అభివృద్ధిని త్వరలో అందరూ చూస్తారని అన్నారు. విశాఖలో మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రణాళికలపై చర్చించామని తెలిపారాయన.

విశాఖలో ఇప్పటికే ఆమోదం పొందిన జాతీయ స్థాయి ఇన్ఫ్రా ప్రాజెక్ట అమలు కోసం కొన్ని సూచనలు చేశామని జవహర్ రెడ్డి తెలిపారు. నీతి ఆయోగ్ ప్రపంచవ్యాప్తంగా ఎంపిక చేసిన 20 నగరాలలో విశాఖ ఒకటి కావడం శుభ పరిణామమని.. 2047 వికసిత్ భారత్ కోసం ఎంపిక చేసిన నాలుగు నగరాలలో విశాఖ ఒకటని ఈ సందర్భంగా సీఎస్ జవహర్ రెడ్డి ప్రస్తావించారు.

## ఈ వ్యవహారంలో కేంద్ర ప్రమేయం ఎక్కడ

(మొదటిపేజీ తరువాయి)

జనతా పార్టీ కలిస్తే బాగుంటుందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ చెప్పారు.. జాతీయ పార్టీగా మా అధినాయకత్వం పొత్తులపై నిర్ణయం తీసుకుంటుందని మరోసారి స్పష్టం చేశారు.. మరోవైపు.. రాష్ట్రంలో మద్యం సహా ఇతర అక్రమాలు మీద కేంద్ర రె మంత్రిత్వ శాఖకు ఫిర్యాదు చేస్తామని ప్రకటించారు పురంధేశ్వరి.. మద్యం అమ్మకాలు మీద ఒక కమిటీ ని రాష్ట్రానికి పంపాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తానని వెల్లడించారు. ఇక, మహిళా బిల్లును సాధ్యం చేసిన ఘనత నరేంద్ర మోడీ సర్కారు దేనంటూ ప్రశంసలు కురిపించారు పురంధేశ్వరి. కాగా, ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్ట్ అయిన చంద్రబాబును రాజమండ్రి సెంట్రల్ జైలులో సీఐడీ అధికారులు ప్రశ్నిస్తున్నారు.. హైకోర్టు తన క్వాష్ పటిషన్ కొట్టివేయడంతో.. సుప్రీంకోర్టులో ఈ రోజు క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు చంద్రబాబు నాయుడు.. సోమవారం రోజు దానిపై విచారణ జరిగే అవకాశం ఉంది.

# స్వర్ణరథంపై గోవిందుడు

తిరుమల, సెప్టెంబర్ 23, మనం న్యూస్: శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజు శనివారం ఉదయం 8 నుండి 10 గంటల వరకు శేషాచలాధీశుడు శ్రీరాముని అవతారంలో ధనుస్సు, బాణం ధరించి తన భక్తుడైన హనుమంతునిపై ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు.వాహనం ముందు భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.

**హనుమంత వాహనం-భగవత్ భక్తి ప్రాప్తి...**

హనుమంతుడు భగవత్ భక్తులలో అగ్రగణ్యుడు. రామాయణంలో మారుతి స్థానం అద్వితీయం. చతుర్వేద నిష్ణాతుడుగా, లంకాభీకరుడిగా ప్రసిద్ధుడైన ఆంజనేయుడు వేంకటాద్రివాసుని మూపున వహించి దర్శనమిచ్చారు. గురు శిష్యులైన శ్రీరామ హనుమంతులు తత్త్వ వివేచన గావించిన మహనీయులు కనుక వాహ్య వాహకరూపంలో ఈ ఇరువురిని చూసిన వారికి పుణ్య ఫలం లభిస్తుంది. సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు స్వర్ణరథంపై శ్రీమలయప్పస్వామివారు భక్తులను కటాక్షిస్తారు. రాత్రి 7 గంటలకు గజవాహనంపై స్వామివారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. వాహనసేవలలో తిరుమల పెద్దజీయర్ స్వామి. తిరుమల చిన్నజీయర్స్వామి, ఈవో



ఎవి.ధర్మారెడ్డి దంపతులు,ఢిల్లీ స్థానికి సలహా మండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, జేఈవో లు సదాభార్గవి,వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమల బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం స్వర్ణరథంపై దర్శనమిచ్చారు శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి. తిరువీధుల్లో స్వామివారి బంగారు తేరుపై ఊరేగారు స్వర్ణరథానికి కల్యాణకట్ట నుంచి తెప్పించిన బంగారు గొలుసుతో స్వామివారిని అలంకరించారు. ఈరోజు ఉదయం హనుమంత వాహనంలో దర్శనమిచ్చారు శ్రీవారు. ఈ రాత్రికి గజవాహనంలో దర్శనం ఇచ్చిన స్వామివారు.

## భారత్‌ను రెచ్చగొట్టడం మా ఉద్దేశం కాదు

కెనడా, సెప్టెంబర్ 23 : భారత్‌ను రెచ్చగొట్టడం తమ ఉద్దేశం కాదంటూనే.. కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో మరోసారి అదే తరహా వ్యాఖ్యలు చేశారు. ఖలిస్థానీ నేత హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య వెనుక భారత్ ఏజెంట్ల పాత్ర ఉండొచ్చన్న విశ్వసనీయమైన సమాచారాన్ని కొద్దివారాల క్రితమే భారత్‌కు కెనడా వెల్లడించిందని ట్రూడో చెప్పారు. ఖలిస్థానీ నేత హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య విషయంలో కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో మరోసారి పాతరాగమే అందుకున్నారు. హర్దీప్ సింగ్ హత్యలో భారత ఏజెంట్ల ప్రమేయంపై విశ్వసనీయమైన సమాచారాన్ని కొద్ది వారాల క్రితమే భారత్ తో కెనడా పంచుకుందని తెలిపారు. తాజాగా మీడియాతో మాట్లాడుతూ కెనడా-భారత్ మధ్య ఉద్రిక్తతలను జస్టిన్ ట్రూడో మరింత పెంచారు. 'ఖలిస్థానీ నేత హర్దీప్ సింగ్ హత్య గురించి సోమవారం నేను మాట్లాడిన విషయానికి సంబంధించి విశ్వసనీయ సమాచారాన్ని కొన్ని వారాల క్రితమే భారత్‌కు అందించాం. ఈ విషయంలో మేం భారత్‌తో నిర్మాణాత్మకంగా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నాం. ఈ తీవ్రమైన అంశంలో వాస్తవాలను గుర్తించేందుకు భారత్ .. మాతో కలిసి పనిచేస్తుందని ఆశిస్తున్నాం' అని ట్రూడో అన్నారు. మరోవైపు.. భారత్‌పై కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో లేవనెత్తిన ఆరోపణలపై అమెరికా తీవ్ర ఆందోళన చెందుతోందని ఆ దేశ విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్ తెలిపారు. కెనడాతో వివాదంపై అమెరికా నేరుగా భారత్ తో సంప్రదించిందని వెల్లడించారు. 'ఈ వివాదంలో జవాబుదారీతనాన్ని అమెరికా చూడాలనుకుంటోంది. కెనడాతో భారత్ కలిసి పనిచేస్తోందని ఆశిస్తున్నాం' అని బ్లింకెన్ అన్నారు. కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన ఆరోపణల వల్ల భారత్ కంటే ఆ దేశానికే ఎక్కువ ప్రమాదమని అన్నారు పెంటగాన్ మాజీ అధికారి మైఖేల్ రూబిన్. వ్యూహాత్మకంగా కెనడా, భారత్ లలో ఏదో ఒక దేశాన్ని ఎంచుకోవాల్సి వస్తే.. అమెరికా భారత్‌నే ఎంచుకుంటుదని తెలిపారు. వ్యూహాత్మకంగా కెనడా కంటే అమెరికాకు భారత్ చాలా ముఖ్యమైనదని అభిప్రాయపడ్డారు. అలాగే కెనడా.. భారత్‌తో పోరాటానికి దిగడాన్ని 'ఏనుగుపై చీమ పోరాటం'గా అభివర్ణించారు. 'ఇరు మిత్ర దేశాల్లో దేన్ని ఎంచుకోవాలని అమెరికాకు ప్రతిష్ఠంభన ఉంటుంది. మిత్రదేశాల్లో అమెరికాకు భారత్ చాలా ముఖ్యమైనది. భారత్.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం' అని తెలిపారు. కాగా.. ఖలిస్థానీ నేత హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యలో భారత ఏజెంట్ల ప్రమేయమున్నట్లు కెనడా ప్రధాని ఇటీవలే ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అప్పటి నుంచి తన వ్యాఖ్యలను కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో సమర్థించుకుంటూ వస్తున్నారు.

## కులగణన అంటే మోడీ భయం

జైపూర్, సెప్టెంబర్ 23 : దేశంలో కులగణన పేరెత్తితే ప్రధాని నరేంద్రమోడీ ఎందుకు భయపడుతున్నారు? అని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ప్రశ్నించారు. కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. రాజస్థాన్‌లోని జైపూర్లో శనివారం పార్టీ కార్యకర్తల సదస్సులో రాహుల్ మాట్లాడారు. ఇండియా పేరును భారత్‌గా మార్చేందుకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశానికి పిలుపు నిచ్చారని, కానీ దానికి బదులుగా మహిళా రిజర్వేషన్ బిల్లును ఉభయసభల్లో ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. 'మొదట్లో మహిళా రిజర్వేషన్ బిల్లు గురించి వాళ్లు మాట్లాడలేదు. ఇండియా వెర్సస్ భారత్ వివాదంపై చర్చించేందుకు ప్రత్యేక సదస్సు అని ప్రకటించారు. ప్రజలు ఈ అంశాన్ని ఏమాత్రం ఇష్టపడకపోవడం, అప్పటికే పార్లమెంట్ ప్రత్యేక సదస్సు గురించి ప్రకటించడంతో వాళ్లకు ఏం చేయాల్లో పాలుపోలేదు. దాంతో మహిళా రిజర్వేషన్ బిల్లును తెరపైకి తెచ్చారు. బిల్లుకు కాంగ్రెస్ మద్దతు ఇచ్చింది. కానీ ఈ రిజర్వేషన్ బిల్లు కార్యరూపం దాల్చాలంటే జనగణన, నియోజకవర్గాల పునర్విభజన అవసరమని బీజేపీ అంటోంది. తద్వారా కనీసం 10ఏళ్లపాటు రిజర్వేషన్ల అమలును జాప్యం చేయాలనుకుంటోంది. తక్షణం రిజర్వేషన్లను అమలు చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. ఓబీసీ మహిళలకు కూడా లబ్ధి చేకూరాలని కోరుతున్నాం' అని రాహుల్ తెలిపారు. ఓబీసీల పట్ల తమకు గౌరవం ఉందని ప్రతిరోజూ మాట్లాడే ప్రధాని కులగణన పేరెత్తితే ఎందుకు భయపడుతున్నారని రాహుల్ ప్రశ్నించారు. ఈసారి జనాభా సేకరణ కులం ఆధారంగా చేపట్టాలని, ఓబీసీలను అవమానపర్చవద్దని, వారిని మోసగించవద్దని రాహుల్ సూచించారు. పార్లమెంట్లో తాను కులగణన అంశాన్ని ప్రస్తావించినప్పుడు బీజేపీ ఎంపీలు తన గొంతు వినపడకుండా చేయాలనే ప్రయత్నం చేశారని విమర్శించారు.

## డే1 ముగిసిన విచారణ

(మొదటిపేజీ తరువాయి)

నుంచి రెండింటి వరకు లంచ్ బ్రేక్ ఇచ్చారు. ఆ తర్వాత రెండో సెషనలో 3 గంటల పాటువిచారణ జరిగింది. రాజమహేంద్రవరం జైలులో చంద్రబాబును సీఐడీ అధికారులు ప్రశ్నించారు. సుమారు 6 గంటలపాటు విచారణ సాగింది. ఉదయం, మధ్యాహ్నం ఇలా రెండు విడతల్లో సీఐడీ అధికారులు ప్రశ్నించారు. సీఐడీ డీఎస్పీ ధనుంజయుడు నేతత్వంలోని 12 మంది సభ్యుల టీమ్ చంద్రబాబును ప్రశ్నించారు. చంద్రబాబును శనివారం ఉదయం 9.45 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విచారించారు. చంద్రబాబు తరపు న్యాయవాది దమ్మాలపాటి శ్రీనివాస్‌తోపాటు మరో ముగ్గురి సమక్షంలో ఈ విచారణ కొనసాగింది. విచారణకు ముందు.. ఆ తర్వాత చంద్రబాబుకు వైద్య పరీక్షలు చేశారు.

**హైకోర్టు ఉత్తర్వులపై సుప్రీంను ఆశ్రయించిన చంద్రబాబు**

ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. స్కిల్ కేసులో క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో చంద్రబాబు తరపు న్యాయవాదులు పిటిషన్ వేశారు. తనపై ఏసీబీ కోర్టు ఇచ్చిన రిమాండ్‌ను క్వాష్ చేయాలని పిటిషన్లో చంద్రబాబు కోరారు. సోమవారం ఈ పిటిషన్ను ప్రధాన న్యాయమూర్తి ఎదుట ప్రత్యేకంగా మెన్షన్ చేసి.. వెంటనే విచారణ చేపట్టాలని కోరే అవకాశం ఉంది. దర్యాప్తు తుది దశలో ఉన్నందున కేసులో జోక్యం చేసుకోలేమంటూ చంద్రబాబు క్వాష్ పిటిషన్ హైకోర్టు తిరస్కరించిన విషయం తెలిసిందే.



## శ్రీవారి భక్తులకు అన్నదానం చేసిన ఆంధ్రాబ్యాంకు రిటైర్డ్ ఉద్యోగులు




అలిపిరి, సెప్టెంబర్ 23, మనం న్యూస్: అలిపిరి నుంచి తిరుమలకు నడిచి వెళ్ళే భక్తులకు ఆంధ్రాబ్యాంకు రిటైర్డ్ ఉద్యోగులు శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఆంధ్రా బ్యాంకు ప్రారంభించి వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆ బ్యాంకులో పదవీ విరమణ పొంది తిరుపతి పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న రిటైర్డ్ ఉద్యోగులు తిరుమలకు అలిపిరి నుంచి కాలిబాట మార్గంలో వెళ్లే భక్తులకు పులిహోర దద్దోజనంతో కూడిన ఆహారాన్ని ప్రత్యేక బాక్సుల్లో వేసి,మినరల్ వాటర్ బాటిల్ తో పాటు బ్యాగుల్లో వేసి భక్తులకు అందజేశారు. ఆంధ్రాబ్యాంకును స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య ఆలోచన మేరకు 1923వ సంవత్సరంలో ఏర్పాటు చేసి, నేటికి వంద సంవత్సరాలు పూర్తి అయిందని తెలిపారు. ఈ బ్యాంకు ద్వారా ఎందరో ఉద్యోగాలు పొందారని,ఆంధ్రాబ్యాంకు ద్వారా కొన్ని కోట్ల మంది ఆర్థిక సహాయం పొంది జీవితాల్లో స్థిరపడ్డారనీ పేర్కొన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో నడింపల్లి కృష్ణ,మునుగోటి కృష్ణ మూర్తి, మునిరత్నం నాయుడు,శ్రీకాంత్, సుబ్రమణ్యం, భాస్కర్ రెడ్డి, రామ్మూర్తి రెడ్డి ఇంకా పలువురు ఆంధ్రాబ్యాంకు రిటైర్డ్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అందులోనూ పెరటాసి నెల మొదటి శనివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో ఈ అన్న ప్రసాద్ వితరణ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో పెరటాశి నెల పూజలు





సోమల, సెప్టెంబర్ 23, మనం న్యూస్ : పుంగనూరు నియోజకవర్గంలోని భూదేవి శ్రీదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో శనివారం పెరటాశి నెల పూజలు ఘనంగా నిర్వహించారు. స్వామికి అత్యంత ప్రీతికరమైన పెరటాశి నెలలో భక్తులు పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలో పుంగనూరు, చౌడేపల్లి, సోమల, సదుం, పులిచెర్ల, రొంపిచర్ల మండలాలలోని ఆలయాల్లో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఉపవాసాలతో ఆలయాలకు చేరుకుని పిండి తలిగలు వెలిగించి దేవునికి పూజలు చేశారు. ఆలయాలకు వచ్చిన భక్తులకు అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయాలన్నింటిని విద్యుత్ దీపాలు, వివిధ రకాల పూలతో సుందరంగా అలంకరించారు.

## అండర్ -23 క్రికెట్ జట్టులో వాల్మికిపురం క్రీడాకారులు





మదనపల్లి, సెప్టెంబర్ 23, మనం న్యూస్ : అండర్ 23 సౌత్ జోన్ క్రికెట్ జట్టులో వాల్మీకిపురం సబ్ సెంటర్ క్యాంప్ నుండి ఇద్దరు క్రీడాకారులు ఎంపికైనట్లు కోచ్ గుండ్లూరు సునీల్ కుమార్ తెలిపారు. పీ. భవానీ ప్రసాద్ ఓపెనింగ్ బ్యాట్స్ మన్, అనీల్ కుమార్ మీడియం పేస్ బౌలర్ వీరు మొదట గా ఉమ్మడి చిత్తూరు జిల్లా జట్టుకు ఎంపికై కడపలో జరిగిన పోటీలలో పాల్గొని ప్రతిభ చాటారు. సౌత్ జోన్ (చిత్తూరు, కడప, నెల్లూరు, అనంతపురం, కర్నూల్) తరుపున పాల్గొన నున్నారు. వీరు రేపటి నుండి ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ మెన్ యూ 23 జోనల్ వన్డే 50 ఓవర్స్ ఎప్పిష్టవంలు కడపలో జరిగే పోటీలలో పాల్గొంటారని తెలిపారు. వీరి ఎంపిక పట్ల ఉమ్మడి చిత్తూరు జిల్లా అసోసియేషన్ సభ్యులు, వీసీసీ సభ్యులు మరియు సీనియర్ క్రికెట్ క్రీడాకారులు,క్యాంప్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు

## జడ్పీ సీఈఓతో పెద్దిరెడ్డి భేటీ



సోమల, సెప్టెంబర్ 23, మనం న్యూస్ : చిత్తూరు జిల్లా జడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డితో వైకాపా రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి శనివారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పుంగనూరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్షించారు. అలాగే చేపట్ట వలసిన పలు అభివృద్ధి పనులు గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పీఏలు మునితు కారం, మురళి పాల్గొన్నారు.

# హనుమంత వాహనసేవలో విశేషంగా ఆకట్టుకున్న కేరళ కళా బృందాల ప్రదర్శన

తిరుమల, సెప్టెంబర్ 23, మనం న్యూస్: శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఆరవ రోజైన శనివారం ఉదయం హనుమంత వాహనసేవలో టీటీడీ హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో నిర్వహించిన కళా బృందాల ప్రదర్శనలు భక్తులకు ఆధ్యాత్మికానందం కలిగించాయి. ఆంధ్ర, తమిళనాడు, కేరళ ప్రాంతాలకు చెందిన 10 కళాబృందాలలో 275 మంది కళాకారులు ప్రదర్శనలిచ్చారు. కేరళ రాష్ట్రం పాలక్కాడ్కు చెందిన చెన్న



మేళం (కేరళ డ్రమ్స్) బృందంలో 25 మంది కళాకారులు ఉన్నారు. వీరు డ్రమ్స్, తాళాలు లయబద్ధంగా వాయిస్తూ అందుకు అనుగుణంగా అడుగులు వేస్తూ నృత్యం చేశారు. అదేవిధంగా 25 మంది మహిళలు కేరళ



సాంప్రదాయ వస్త్రధారణతో తిరువాతరకలై నృత్యం చేస్తూ భక్తులను విశేషంగా ఆకర్షించారు. తమిళనాడు రాష్ట్రం చెన్నైకి చెందిన శ్రీ భరత కళా అకాడమికి 30 మంది యువతులు శ్రీ కృష్ణవైభవం నృత్యం ప్రదర్శించారు. రాజమండ్రికి చెందిన శ్రీ లక్ష్మీ గణేశ భజన మండలికి చెందిన 25 మంది యువతుల జానపద నృత్యం, తిరుమల శేష భజన మండలికి చెందిన 25 మంది కళాకారులు నవ దుర్గల వేషధారణలో దేవిస్తోత్రానికి అనుగుణంగా నృత్యం ప్రదర్శించారు. అనంతపురంకు చెందిన 15 మంది అన్నమయ్య కీర్తనలకు భరతనాట్యం ప్రదర్శించారు.....

## రెండు రోజుల మెగా మల్టీ స్కిల్ వర్క్ షాప్‌ను సద్వినియోగం చేసుకోండి

- మంత్రి రోజా
- సమాజానికి ఉపయోగపడే, మార్కెట్లో డిమాండ్ ఉన్న కోర్సులు చేసి పూర్తి నైపుణ్యం పెంపొందించుకుని అందిపుచ్చుకోవాలి
- కలెక్టర్

తిరుపతిటౌన్, సెప్టెంబర్ 23, మనం న్యూస్: సమాజానికి ఉపయోగపడే, మార్కెట్లో డిమాండ్ ఉన్న కోర్సులు చేయడం ద్వారా జీవితంలో నైపుణ్య పెంపుదల, పురోగతి తో పాటు జీవనోపాధికి ఎంతగానో ఉపయోగ పడతాయని నేడు రేపు జరగనున్న రెండు రోజుల ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని శిక్షణ అభ్యర్థులను ఉద్దేశించి మంత్రి ఆర్కే రోజా అన్నారు.శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్ నందు సెట్విన్ తిరుపతి వారి ఆధ్వర్యంలో యువజన సంక్షేమ శాఖ కార్యక్రమాల కింద నిర్వహించబడుతున్న రెండు రోజుల వర్క్ షాప్ ఈనెల 23, 24 న నిర్వహించనున్న నేపథ్యంలో పర్యాటక, యువజన, సాంస్కృతిక క్రీడా శాఖా మంత్రి శ్రీమతి ఆర్కే రోజా మాట్లాడుతూ నిరుద్యోగ యువత తమ స్కిల్స్ పెంచుకుని తాము ఎంచుకున్న రంగాలలో నిజ జీవితంలో జీవనోపాధికి ఉపయోగించుకోవాలని సూచించారు. డిమాండ్ కలిగిన అంశాలలో నైపుణ్యం పెంపొందించుకుని సమాజానికి ఉపయోగపడే, మార్కెట్‌ను అందిపుచ్చుకొన్నప్పుడే మనగలుగుతామని అన్నారు. యువతను చూసినప్పుడు గుర్తుకు వచ్చిన స్వామి వివేకానంద చెప్పిన ఒక కొటేషన్ చెప్తూ యువత దేశానికి గొప్ప ఆస్తి అని, మన ఆంధ్ర ప్రదేశ్ లో యువత చాలా గొప్పదని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉచితంగా శిక్షణ అందిస్తున్న హెచ్ జి మీడియా వారికి, త్రివేణి ఆరట్స్ వారికి, సహకరిస్తున్న ప్రవీణ్ గారికి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. యానిమేషన్ కు మంచి భవిష్యత్తు ఉందని అన్నారు.అంతకు ముందు కలెక్టర్ మాట్లాడుతూ ఈ రెండు రోజుల మెగా మల్టీ స్కిల్ వర్క్ షాప్ నందు శిక్షణ ఇస్తున్న కోర్సులను శ్రద్ధగా విని తమకు ఆసక్తి కలిగిన కోర్సుపై అవగాహన పెంచుకొని నిష్ణాతులు కావాలని ఆకాంక్షించారు. సమాజంలో అవసరమైన,




డిమాండ్ కలిగిన అంశాలలో నైపుణ్యం పెంపొందించుకుని సమాజానికి ఉపయోగపడే, మార్కెట్‌లో డిమాండ్ ను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ ఇవ్వబడుతున్న కోర్సులు యువతకు వారి జీవనోపాధికి ఉపయోగపడే డిమాండ్ కలిగిన కోర్సులని, దీనికి సహకరిస్తున్న ప్రవీణ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పారామెడికల్ సైన్స్ తిరుపతి వారి సహకారం అభినందనీయమని తెలిపారు. ఇందులో అనిమేషన్ మరియు మల్టీమీడియా అప్లికేషన్స్, ఫోటోగ్రఫీ, వీడియో ఎడిటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ మార్కెటింగ్, వెబ్సైట్ మేకింగ్ పర్సనాలిటీ డెవలప్మెంట్, సాఫ్ట్ స్కిల్స్, మోటివేషనల్ క్లాసెస్ ఏర్పాటు ఎంతగానో నిజ జీవితంలో ఉపయోగపడతాయని అన్నారు. రాబోయే కాలంలో భవిష్యత్తు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌దే అని మంచిగా అవగాహన పెంచుకుని, తదుపరి దానిపై మరింత అడ్వాన్స్డ్ కోర్సులు చేసి మంచి నైపుణ్యంతో మార్కెట్ డిమాండ్‌ని అందిపుచ్చుకోవాలి అని అన్నారు. ఫోటో వీడియో ఎడిటింగ్ వాటికి ఎప్పటికీ డిమాండ్ ఉంటుందని, కావల్సింది క్రియేటివిటీ అన్నారు. డిగ్రీలు ఎన్ని ఉన్నాయనే కాదు, అందులో నైపుణ్యం పెంచుకోవాలి అప్పుడే విలువ ఉంటుందని అన్నారు. సెట్విన్ సి ఈ ఓ మురళి కృష్ణ కార్యక్రమం ఉద్దేశ్యం ప్రారంభోపన్యాసంలో వివరించారు.ఈ కార్యక్రమంలో సెట్విన్ మేనేజర్ మోహన్, శిక్షణ పొందగోరు అభ్యర్థులు, ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపికి మద్దతుగా జనసేన పార్టీ ఇరు పార్టీలు నిరసన

- తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జనసేన పార్టీ అధ్యక్షుడు వారి ఆధ్వర్యంలో



బంగారు పాల్యం, సెప్టెంబర్ 23, మనం న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రిమైండకు పంపించడం తెలుగుదేశం పార్టీ. అధ్యక్షులు ఎన్ పి జయ ప్రకాష్. అధ్యక్షులు కోడి చంద్రయ్య మీరు పార్టీల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం ముందు బెంగళూరు చెన్నై జాతర గారి పక్కనే టెంట్ వేసి 20 రోజులుపైగా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎంపీ జయప్రకాష్. జనసేన పార్టీ నాయకులు పార్టీ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు యువతులు పూతలపట్టు నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు మహిళలు కృష్ణకుమారి. దేవాని. నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు ఎన్పిజే ప్రకాష్ మాట్లాడుతూ ఏ తప్పు చేయని మా నాయకులు చంద్రబాబు నాయుడు ని అక్రమ కేసులు పెట్టి ఆయన్ను నంద్యాల అరెస్ట్ చేసి జైల్లో పెట్టడం మంచిది కాదనిఅన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు.. అలాగే 14వ సంవత్సరం ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ని.45 సంవత్సరాలుగా ఉన్న మా నాయకుడు. ప్రతిపక్ష నాయకుడిగా.73 ఏళ్ల వయసు గల వ్యక్తిని అక్రమ కేసులు పెట్టి ఆయన్ను అరెస్ట్ చేయడము మంచిది కాదని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి మాజీ నారా చంద్రబాబు నాయుడుకి తగ్గిందని అన్నారు. అక్రమ కేసులు పెట్టి ఆయన్‌ఇబ్బందులు కలిగించి కనీసం వారి సతీమణి బాధ కూడా ఒకసారి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి మాజీ ముఖ్యమంత్రిని చంద్రబాబు నాయుడుని బెయిల్ ఇచ్చి విడుదల చేయాలని తెలుగుదేశం పార్టీ తరపున కార్యకర్తతో తెలిపారు. తెలుగుదేశం పార్టీ తెలుగుదేశం పార్లమెంటు సభ్యులు 170 గొల్లపల్లి ప్రకాష్ నాయుడు. అధ్యక్షుడు కోడి చంద్రయ్య. శాంతమూర్తి. బాలు. ఉపాధ్యక్షులు జనార్ధన్ గౌడ్. సింగల్ విండో అధ్యక్షులు మాజీ హేమచంద్ర నాయుడు. వైస్ సర్పంచి లోకనాథ నాయుడు.. మాజీ సింగల్ విండో అధ్యక్షులు నాయుడు. జంబు వారి పల్లి వైస్ సర్పంచి కమల్ నాథ్ రెడ్డి. వంశి. జెసిపి శివ. మాజీ ఎంపీటీసీ కీరమంద శ్రీనివాసులు. సర్పంచి భర్త బాబు. సురేంద్ర. రమేష్. గిరిబాబు.మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రవి. రైతు నాయకుడు రాజేంద్రనాయుడు. సుబ్రహ్మణ్యం. మహిళలు దేవాని. పూతలపట్టు తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు కృష్ణకుమారి. రఘు. (కవి)చంద్రశేఖర్.తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి షాకీర్. నాసిర్. పలువురు ప్రతిస్పాటి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## శ్రీసిటీని సందర్శించిన సజ్జన్ జిందాల్

- క్రియా యూనివర్సిటీలో జెఎస్‌డబ్ల్యు అకడమిక్ బ్లాక్ ప్రారంభం



శ్రీసిటి, సెప్టెంబర్ 23, మనం న్యూస్: శ్రీసిటీలోని క్రియా యూనివర్సిటీ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడు, జేఎస్‌డబ్ల్యు గ్రూప్ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్, భారతీయ స్టీల్ టైకూన్ సజ్జన్ జిందాల్ శనివారం శ్రీసిటీని సందర్శించారు. క్రియా యూనివర్సిటీ ఆవరణలో కొత్తగా నిర్మించిన జెఎస్‌డబ్ల్యు అకడమిక్ బ్లాక్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఆయనకు యూనివర్సిటీ ఛాన్సలర్ ఎన్.వఘుల్, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ నిర్మలరావు, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి సాదర స్వాగతం పలికారు. నూతన భవనం ప్రారంభోత్సవం అనంతరం ఆడిటోరియంలో జరిగిన సమావేశంలో వాఘుల్ మాట్లాడుతూ యూనివర్సిటీ ఏర్పాటు మరియు దీనికి మద్దతుగా జిందాల్ కీలక పాత్ర గురించి వివరించారు. శ్రీసిటీ యాజమాన్యం కూడా యూనివర్సిటీ క్యాంపస్ కోసం పరిశ్రమల మధ్య, పర్యావరణ అనుకూల వాతావరణంలో విశాలమైన స్థలాన్ని ఉదారంగా కేటాయించారని కొనియాడారు. జిందాల్ తరహా దాతల నిరంతర సహకారంతో ఈ సంస్థ నలంద, తక్షశిలతో పోల్చదగిన దేశంలోని అగ్రశ్రేణి విశ్వవిద్యా



లయాలలో ఒకటిగా ప్రసిద్ధి చెందడం ఖాయమంటూ తన ప్రగాఢ ఆశావాదాన్ని వ్యక్తం చేశారు.సజ్జన్ జిందాల్ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ, పారిశ్రామికవేత్తల సహకారంతో లిబరల్ ఆరట్స్ సంస్థను నెలకొల్పాలనే ఆలోచన వచ్చిన సందర్భంగా వాఘుల్తో తన మొదటి సమావేశాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ ఆలోచన తనను ఎంతగానో ఆకట్టుకుందని, వెంటనే నా సహకారం ఇవ్వడానికి అంగీకరించానన్నారు. క్రియా సంస్థను ఇంత అద్భుతమైన రూపంలో చూడటం, సమాజానికి ప్రయోజనకరమైన వందలాది యువకులను తీర్చిదిద్దడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. క్రియా పురోగతికి, సంస్థను కొత్త శిఖరాలకు చేర్చడానికి తమ నిరంతర సహకారాన్ని కొనసాగిస్తామంటూ ఆయన పేర్కొన్నారు.జిందాల్కు అభినందనలు తెలిపిన డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, 2009లో జిందాల్ నేతృత్వంలోని అసోచామ్ ప్రతినిధి బృందం జపాన్కు వెళ్లిన సందర్భంగా వారి అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. అప్పటి నుండి శ్రీసిటీ పురోగతిని ఆయనకు తెలియచేస్తున్నట్లు తెలిపారు. దేశంలోని అగ్రశ్రేణి పారిశ్రామిక పార్కుల్లో ఒకటిగా శ్రీసిటీ వేగంగా అభివృద్ధి చెందడం పట్ల జిందాల్ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి విచ్చేసి అద్భుతమైన భవనాన్ని విరాళమిచ్చినందుకు సజ్జన్ జిందాల్ మరియు శ్రీమతి సంగీతా జిందాల్కు క్రియా వీసీ ప్రొఫెసర్ నిర్మలరావు కృతజ్ఞతలు తెలిపారు.

## ఐరాలలో మెగా ఉచిత వైద్య శిబిరం

- స్వేరో అనే పదం ఆక్స్ఫర్డ్ డిక్షనరీలో చోటు సంపాదించిన సందర్భంగా వేడుకలు
- ఆర్.వి.యస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో స్వేరోస్ సంస్థ అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



ఐరాల, సెప్టెంబర్ 23, మనం న్యూస్: ఈ వైద్య శిబిరం ఐరాల సబ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు మరియు ఐరాల మండల బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులు వెంకటస్వామి, ఐరాల పి.హెచ్.సి సిబ్బంది ఉమాపతి,రాజేంద్ర, రిటైర్డ్ టీచర్ అన్నయ, యల్లంపల్లె సర్పంచ్ రాజేంద్ర,మండల వైసీపీ సేవ దళ్ అధ్యక్షులు బ్రహ్మతేజ, స్వేరోస్ సంస్థ నాయకులు వినోద్,పవన్, సాయి పృధ్వీ, భరత్ కేక్ కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో స్వేరో సర్కిల్ రాష్ట్ర కోశాధికారి వినోద్ కుమార్ మాట్లాడుతూ స్వయిరో అంటే సోషల్ వెల్ఫేర్ అయిరోస్ (స్కై ఇన్ ది లిమిట్ - ఆకాశమే హద్దు) అనే అర్థం. కులం మతం వర్గంలాంటివి చూడకుండా మనము ఏ సమాజం నుంచి వచ్చామో, ఆ ఎదుగుదలకు కారణమైన సమాజం కొరకు రుణంతీర్చవల్సిన బాధ్యత మనపై (పేబ్యాక్టు సొసైటీ) ఉన్నదని గుర్తుచేస్తుంది. ఈ స్వేరోస్ సంస్థ ముఖ్యంగా అక్షరం, ఆరోగ్యం, ఆర్థికం, ఆత్మగౌరవల సాధనే లక్ష్యంగా పనిచేస్తుంది తెలిపారు. అందులో భాగంగా ఆరోగ్యం మీద ఈ రోజు ఐరాల మండల కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగందన్నారు. ఈ కార్యక్రమం లో అర్.వి.యస్. వైద్య సిబ్బంది డాక్టర్లు ప్రీతి, మైత్రి, సుస్మిత హాస్పిటల్ పి.ఆర్ ఓ మహేంద్ర మిగిలిన సిబ్బందితో పాటు ఐరాల యూత్ వంశీ, వెంకటేష్, కిరణ్, వర, చిరంజీవి,అనిల్,ప్రవీణ్,రమేష్, తరితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఐడీ కార్డులు పంపిణీ

- రూ 4,000/లు వితరణ
- గోపాలకృష్ణ నిర్మల



చంద్రగిరి, సెప్టెంబర్ 23, మనం న్యూస్ : మండల పరిధిలోని వెంకటంపేట పంచాయతీలో నూతనంగా ఏర్పాటు చేసిన పాఠశాలలో విద్యార్థులకు ఐడి కార్డులు పంపిణీ చేశారు. శనివారం ఐతేపల్లి పాఠశాల ఉపాధ్యాయులు టి గోపాలకృష్ణ టి నిర్మల పిల్లల భోజనాల ఖర్చులకు రూ4,000/లు వంట చేసే ఆయాలకు నగదు వితరణ చేశారు. ఈ క్రమంలో ఎంఈఓ 1 శ్రీవరం లలిత కుమారి, ఎంఈఓ 2 భాస్కర్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని, వలస కుటుంబాల పిల్లల కోసం నూతనంగా పాఠశాల ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు. ఇందులో భాగంగా ఎంఈఓ చేతుల మీదుగా విద్యార్థులకు ఐడి కార్డులు అందజేస్తారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పిల్లలు ఉద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణగా మెలిగి శ్రద్ధగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటయ్య, ప్రధానోపాధ్యాయులు వరలక్ష్మి ఉపాధ్యాయులు శాంతమ్మ, భారతీదేవి, శ్యామల, రమేష్, పూర్ణిమ, ఎన్ ఆర్ఎస్ టిసి ఉపాధ్యాయులు లలిత, రేవతి విద్యార్థులు పాల్గొన్నారు.

## బియ్యంతో వేసిన చంద్రబాబు ముఖ చిత్రం

కుప్పం, సెప్టెంబర్ 23, మనం న్యూస్: కుప్పం నియోజకవర్గ ఎమ్మెల్యే మాజీ ముఖ్యమంత్రి శ్రీ నారాచంద్రబాబు నాయుడు గారి అరెస్ట్ గాను కుప్పం కళాకారుడు పురుషోత్తం( పూరి అర్ట్) తన దైనశిలిలో ఐయాం విత్ సీబీఎన్ అని బియ్యంతో చిత్రం వేశారు. తను మాట్లాడుతూ కుప్పంకి చాలా సేవలు, అభివృద్ధి పనులు చేసారని వాటిని గుర్తు చేసుకొంటూకుప్పంకి చెందిన వాడిగా తన చిత్రం వేశారూ అని సోషియల్ మీడియాలో వైరల్‌గా చకర్లు కొడుతుంది.

# ప్రతిపక్ష పార్టీలు లేకుండా చేయాలని సీఎం కుట్ర చేస్తున్నారు

కుప్పం, సెప్టెంబర్ 23, మనం న్యూస్ : కుప్పం మునిసిపాలిటీ కి సంబంధించి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా, కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు. నియోజకవర్గం లోని అన్ని ప్రాంతాల నుంచి బీసీలు అత్యధిక సంఖ్యలో తరలివచ్చి రిలే నిరాహార దీక్షలో పాల్గొని చంద్రబాబు నాయుడు గారికి మద్దతు తెలిపారు. తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిపక్షాలను లేకుండా చేయాలని జగన్మోహన్ రెడ్డి కుట్ర చేస్తున్నారని విమర్శించారు. అయితే తెలుగుదేశం పార్టీ ఇలాంటి ఎన్నో ఆటుపోట్లు చూసిందని, కోట్ల మంది కార్యకర్తల అండదండలు పార్టీకి ఉన్నాయన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కేసు విషయంలో సాక్షిలో పూర్తిగా అవాస్తవాలు ప్రచురిస్తున్నారని, కానీ జనం నమ్మే పరిస్థితిలో లేరన్నారు. గతంలో ఎన్ని కేంద్రాలలో శిక్షణ ఇచ్చారు, ఎంతమంది దాని ఆధారంగా ఉద్యోగాలు సంపాదించారు అన్న విషయాలపై పూర్తి వాస్తవాలు వెలుగులోకి వస్తాయని చెప్పారు. కానీ వైసీపీ ప్రభుత్వం అవేమీ పట్టించుకోకుండా, కొందరు అధికారులను గుప్పిట్లో పెట్టుకుని, చంద్రబాబు నాయుడుని కేసులో ఇరికించిందని అన్నారు. ఈ రోజు అన్ని వర్గాల ప్రజలు రోడ్లపైకి వచ్చి చంద్రబాబు అరెస్టు పట్ల తీవ్రంగా నిరసన తెలుపుతున్నారని, బాబు తప్పు చేయలేదని దానికి అదే పెద్ద నిదర్శనం అన్నారు. వైసిపి ప్రభుత్వం బీసీలను తీవ్రంగా మోసం చేసిందని, గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు బీసీలకు అన్ని విధాల మేలు జరిగేలా పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. కుప్పం నియోజకవర్గం లో బీసీలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఆ





యన హామీ ఇచ్చారు. కొంతమంది చంద్రబాబు నాయుడుపై సోషల్ మీడియాలో అసభ్యకరంగా పోస్టులు పెడుతున్నారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే , ఈ ప్రభుత్వంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సోషల్ మీడియాలో పోస్టింగ్ చేయాలని హితవు పలికారు. చంద్రబాబు నాయుడు అరెస్టు విషయంలో ఎవరూ అధైర్య పడవద్దు అని, ఆయన నిర్దోషిగా త్వరలోనే బయటకు వస్తారని అన్నారు.

### ఏపీలో లిక్కర్ మాఫియాపై సీబీఐ విచారణ ?

చంద్రబాబు నాయుడు రిమాండ్‌పై వైఎస్సార్సీపీ నాయకులు పండగ చేసుకుంటున్నారు.తమదే విజయంగా చెప్పుకుంటున్నారు.ఇప్పుడు వైఎస్సార్సీపీ శిబిరంలో కొత్త కలకలం మొదలైంది,ఇది జగన్ శిబిరానికి చెమటలు పట్టిస్తుంది.ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి,ఆయన దళారులు చేస్తున్న మద్యం మాఫియాపై సీబీఐ విచారణ అవసరమని ఏపీ బీజేపీ చీఫ్ దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు.నేను ఇటీవల ఒక మద్యం దుకాణాన్ని విచారించగా,వారు ఆ రోజు రూ.1 లక్ష విలువైన మద్యం విక్రయించినట్లు గుర్తించారు.అయితే ప్రభుత్వానికి చేరిన మొత్తం కేవలం రూ.700 మాత్రమే ఈ సొమ్ము అంతా జగన్, ఆయన పక్షాల జేబుల్లోకి వెళుతున్నట్లు స్పష్టమవుతోంది.ఈ మద్యం మాఫియాపై సీబీఐ విచారణకు డిమాండ్ చేస్తున్నాం అని పురంధేశ్వరి తెలిపారు.వైసీపీ దళారులు నడుపుతున్న మద్యం సిండికేట్ చాలా ఫిర్యాదులు వచ్చాయి.ఇప్పుడు ఇదే అంశంపై సీబీఐ విచారణ జరిపించాలని బీజేపీ పెద్దలు డిమాండ్ చేశారు.

### పల్లెబాటపై వైఎస్సార్ ఎమ్మెల్యేల అసహనం !

గత నాలుగున్నరేళ్లుగా రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని,ఏ ఒక్క ప్రాజెక్టుకు నిధులు కేటాయించలేదన్నారు. పర్యవసానంగా, వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేలు మా ప్రభుత్వ పనితీరును పెంచడానికి అనేక ప్రయత్నాలు చేశారు.పురోగతి లేకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. ఈ కార్యక్రమాలు ఆశించిన ఫలితాన్ని ఇవ్వకపోవడం తో,'పల్లెబాట'లో భాగంగా అక్టోబర్ 1 నుండి గ్రామాలకు స్థానిక సం స్థల ప్రతినిధులను పంపాలని ముఖ్యమంత్రి జగన్ నిర్ణయించారు. అయితే, సర్పంచ్లు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలకు అధికారం లేకపోవడమేమిటని, నిధుల కొరతను వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేలు ప్రశ్నిస్తున్నారు.అంతేకాకుండా ప్రభుత్వం సర్పంచ్ల ఖాతాల్లోని నిధులన్నీ మురిగిపోవడంతో గ్రామాల్లో ఎలాంటి ప్రాజెక్టులు చేపట్టలేని పరిస్థితి నెలకొంది.సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజాప్రతినిధుల్లో,వైఎస్సార్సీపీ శ్రేణుల్లో ఉత్సాహం కనిపించకపోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. చంద్రబాబు అరెస్టు తర్వాత ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతోందని, జగన్కు ఆదరణ తగ్గుతోందని వైఎస్సార్సీపీ ప్రతినిధి వ్యాఖ్యానించారు. నాలుగున్నరేళ్లుగా స్థానిక సంస్థలకు నిధులు కేటాయించకుండా నేరుగా ప్రజల వద్దకు వెళ్లడం ఎంతవరకు సబబు అని ప్రశ్నిస్తున్నారు. ఎంపీపీ, జెడ్పీ సమావేశాల సందర్భంగా పలువురు సభ్యులు తమను ఎందుకు ఎన్నుక

## రెగ్యులర్ ఉద్యోగులతో పాటు పిఆర్సీ అమలు చేయాలి



పాకాల, సెప్టెంబర్ 23, మనం న్యూస్: రెగ్యులర్ ఉద్యోగులతో పాటు పి.ఆర్.సి.అమలు చేయాలని పాకాల మండలం సమగ్ర శిక్షా ఉద్యోగులు కోరారు. మండలంలో పని చేస్తున్న సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగులు శనివారం యమ్.ఈ.ఓ.కు వినతిపత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ మేము అంతా పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదివి ఉన్నామని ,పాఠశాల సహాయకులకు సంభందించిన పోస్ట్ అని అన్నారు.కావున వారికి ఇచ్చే అన్ని సదుపాయాలు మాకు కల్పించాలని కోరారు.సమాన పనికి సమాన వేతనం ఉండేటట్లు చూడాలని కోరారు.అదే విధంగా ప్రతి నెల 5 వ తేదీ లోపల జీతాలు ఇవ్వాలని అన్నారు.చైల్ కేర్ సెలవులు కూడా మంజూరు చేయాలని అన్నారు.రెగ్యులర్ ఉద్యోగులతో పాటు హెల్త్ కారడ్స్ మంజూరు చేయాలని కోరారు.ప్రస్తుతం కాలంలో చాలీ చాలని జీతాలతో బ్రతకడం చాలా కష్టంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో సి.ఆర్.పి.లు ,ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 23, మనం న్యూస్: దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కారికాల వేలన్ శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని శనివారం దర్శించుకున్నారు. శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆయనకు ఆలయ దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనాలు ఏర్పాటు చేసిశారు. దక్షిణామూర్తి సన్నిధి వద్ద వారికి శేష వస్త్రాలతో సత్కరించి స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందజేశారు. కా ర్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు తనయుడు ఆకర్ష రెడ్డి, ఏఈఓ ధనపాల్, టెంపుల్ సూపరిండెంట్ నాగభూషణం, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్, సుదర్శన్ రెడ్డి, పట్టణ ప్రముఖులు వి.మస్తాన్, కొల్లు హరిఘునాథ్ రెడ్డి మని పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్య సంరక్షణే లక్ష్యం

కుప్పం, సెప్టెంబర్ 23, మనం న్యూస్ : కుప్పం మండలం సంబంధించి వి మిట్టపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా శనివారం ఇంటింటికీ ఆరోగ్య సిబ్బంది వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని, అక్కడే కావాల్సిన పరీక్షలు చేసారు. సుమారు 30 కుటుంబాలకు పరీక్షలు నిర్వహించారని తెలిపారు. ప్రజల ఆరోగ్య సంరక్షణే తమ లక్ష్యమని వారు పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి చేపట్టిన జగనన్న సురక్ష' కార్యక్రమం తరహాలోనే జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమంలో కూడా సిబ్బంది ఇంటింటికీ వెళ్లి, ప్రజల ఆరోగ్య సమస్యలు, అవసరాలు తెలుసుకొని పరిష్కరిస్తారు. తొలుత వాలంటీర్లు, గృహ సారథులు, ప్రజాప్రతినిధులు వారి పరిధిలోని ఇళ్లను సందర్శించి, ప్రజలందరికీ ఈ కార్యక్రమం గురించి అవగాహన కల్పిస్తారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జై శ్రీ, ఏఎన్ఎం మోహన్ అమ్మ, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రియురాలిని హత్య చేసిన ప్రియుడు

- పోలీసుల అదుపులో నిందితుడు
- కేసు దర్యాప్తు చేపట్టిన కర్నాటక పోలీసులు





మదనపల్లి క్రైమ్, సెప్టెంబరు 23, మనం న్యూస్ : యువకుడు తన ప్రియురాలిని హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించిన సంఘటన శుక్రవారం కర్ణాటకలో వెలుగు చూసింది.రాయల్పాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని సునకల్లు అటవీ ప్రాంతంలో యువతి మృతదేహం పడి ఉండటాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. వారు సంఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి ఘటనపై ఆరా తీశారు. దర్యాప్తులో భాగంగా ఆర్టీసీ మెకానిక్ గా పనిచేస్తున్న పీలేరుకు చెందిన ఆనంద్ కుమార్తె హర్షితగా నిర్ధారణ చేశారు. కాగా యువతి మదనపల్లెలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతూ ఎంఎల్ఎల్ ఆసుపత్రి సమీపాన ఉన్న ప్రభుత్వ హాస్టల్లో ఉంటోంది. ఈమె కొద్దిరోజుల కిందట తమ బంధువైన కలికిరి మండలం వాడావాండ్లపల్లికి చెందిన హేమంత్ అనే యువకుడి ప్రేమలో పడింది. ఈ క్రమంలో ఇద్దరూ రాయల్పాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని సునకల్లు అటవీ ప్రాంతంలో కలుసుకునేవారని పోలీసుల విచారణలో తెలిసింది. అయితే ఇరువురి పెద్దలు వీరి ప్రేమను అంగీకరించి పెళ్లికి ఒప్పుకున్నట్లు తెలిసింది. అయితే కొద్దిరోజులుగా వీరి మధ్య మనస్పర్థలు ఏర్పడినట్లు సమాచారం. దీంతో ప్రియురాలిపై కక్ష పెంచుకున్న ప్రియుడు పథకం ప్రకారం బీరు బాటిల్ తో దాడి చేసి హత్య చేసినట్లు తెలుస్తోంది. తొలుత అనుమానాస్పద మృతి కేసు నమోదు చేసిన పోలీసులు ఆ తరువాత హేమంత్ ను అదుపులోకి తీసుకుని విచారించగా అసలు వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. ప్రియుడే కాలయముడై ప్రియురాలిని హత్య చేసినట్లు దర్యాప్తులో తేలింది. మరిన్ని కోణాల్లో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

# ఓటర్ల లిస్టులో తప్పిదాలు జరగకుండా జాగ్రత్త వహించాలి

- తిరుపతి ఓటర్ నమోదు అధికారి హరిత ఐఏఎస్



తిరుపతి కార్పొరేషన్, సెప్టెంబర్ 23, మనం న్యూస్: తిరుపతి నగరం ఓటర్ల లిస్టులో తప్పిదాలు జరగకుండా జాగ్రత్త వహించాలని బి.ఎల్వోలను ఉద్దేశించి తిరుపతి నియోజకవర్గం ఓటర్ నమోదు అధికారి, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ తెలిపారు. తిరుపతి నియోజకవర్గంలోని పోలింగ్ బూత్ లెవల్ ఆఫీసర్స్ తో శనివారం కచ్చపి ఆడిటోరియంలో ఓటర్ల లిస్ట్ తయారిపై ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ హరిత ఐఏఎస్ మాట్లాడుతూ ఓటర్ల లిస్ట్ పారదర్శకంగా వుండాలనీ, ఎక్కడ కూడా ఎలాంటి తప్పిదాలకు పాల్పడకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఇప్పటికే మీరు సర్వే చేసి రిపోర్ట్ ఇచ్చిన లిస్టును మరోసారి క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. చనిపోయిన వారి పేర్లను ఓటర్ల లిస్ట్ నుండి తొలగించే ప్రక్రియలో మరణించిన వారి కుటుంబికుల నుండి ధరఖాస్తు తీసుకోవడంతో బాటు డెత్ సర్టిఫికెట్ ఖచ్చితంగా తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా కొత్తగా ఓటరు నమోదు చేసుకునేటప్పుడు అన్ని వివరాలను తీసుకోవడంతోబాటు, కావల్సిన సర్టిఫికెట్లను పొందుపర్చాలని కమిషనర్ హరిత సూచించారు. సోమవారం నుండి మరోసారి పూర్తిగా అభ్యంతరాలను, చేరికలను, తీసి వేతలను క్షుణ్ణంగా పరిశీలించి తగు నివేదిక సిద్ధం చేయాలని తిరుపతి ఓటర్ నమోదు అధికారి, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ తెలిపారు. ఈ సమావేశంలో తిరుపతి నియోజకవర్గం ఓటర్ల నమోదు అదనపు అధికారులు డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, అర్బన్ ఎమ్మార్వో వెంకటరమణ, స్మార్ట్ సిటీ జి.ఎం చంద్రమౌళి, రెవెన్యూ అధికారులు కె.ఎల్.వర్మ, సేతుమాధవ్, డిటీ జీవన్, ఆర్.ఐలు, బిఎల్వోలు పాల్గొన్నారు.

# హనుమంతునిపై శ్రీరామ చంద్రుని విహారం

- సారె సమర్పించిన చంద్రగిరి వాసులు





తిరుపతి రూరల్, సెప్టెంబర్ 23, మనం న్యూస్: తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.శనివారం ఉదయం మలయప్పస్వామి వారు హనుమంత వాహనంపై శ్రీరాముని అవతారంలో విహరిస్తూ భక్తులకు దర్శనం ఇచ్చారు. అంతకు ముందు స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి నిత్య పూజా కైంకర్యాలు నిర్వహించారు. వాహన మండపంలో స్వామి వారిని పట్టువస్త్రాలు, స్వర్ణ ఆభరణాలతో శ్రీరామునిగా విశేషంగా అలంకరించారు. శ్రీరామచంద్రుని అలంకార భూషితుడైన స్వామిని హనుమంత వాహనంపై కొలువుదీర్చారు. అనంతరం స్వామి హనుమంతునిపై ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. ఆలయ అర్చక బృందం వైఖానస ఆగమ శాస్త్రోక్తంగా పూజా కైంకర్యాలు నిర్వహించారు. వాహన సేవలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, చెవిరెడ్డి లక్ష్మి, తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, లు పాల్గొన్నారు.

### సారెను సమర్పించిన చంద్రగిరి వాసులు

శ్రీవారి హనుమంత వాహన సేవకు చంద్రగిరి మండలం తొండవాడ, శానంబట్ల, పిచ్చినాయుడుపల్లి, దోర్నకంబాల, గంగుడుపల్లి, బుచ్చినాయుడు పల్లి, మిట్టపాళెం గ్రామాలకు చెందిన ప్రజలు సారెను సమర్పించారు.

## తుమ్మలగుంటలో అన్నదానం



తిరుపతి రూరల్, సెప్టెంబర్ 23, మనం న్యూస్: తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట లోని శ్రీ ప్రసన్నాంజనేయ గుడి వద్ద వినాయక చవితి సందర్భంగా 500 మందికి అన్నదాన కార్యక్రమాన్ని శనివారం తుడ ఛైర్మన్, వైఎస్సార్ సీపీ చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సొంత నిధులతో నిర్వహించడం జరిగిందని ఆలయ ధర్మకర్త కరుణాకర్ రెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ధనుంజయ రెడ్డి నితీష్ హరీష్ గోపాల్ ఢిల్లీ ముఖేష్ చక్రి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఐ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా రక్తదానం



బంగారుపాలెం, సెప్టెంబర్ 23, మనం న్యూస్: బంగారుపాలి మండలంలోని తగ్గువారు పల్లి గ్రామపంచాయతీ పరిధిలో వినాయక చవితి సందర్భంగా రక్తదానం నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం పలు గ్రామాల్లో రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రకదాన శిబిరానికి బంగారు పల్ల సీఐ నాగరాజు రావు ముఖ్య అర్ధిక పాల్గొని పలువురు దగ్గర ఏర్పాటు చేశారు. రక్తదానం చేయడం చాలా మంచిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పరుగులు పోలీసులు గ్రామస్తులు పాల్గొన్నారు

## స్వర్ణరథంపై ఊరేగిన కోనేటి రాయుడు





తిరుమల,సెప్టెంబర్ 23, మనం న్యూస్: శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా 6వ రోజైన శనివారం సాయంత్రం 4 గంటలకు శ్రీవారు బంగారు తేరులో పయనిస్తూ, భక్తుల్ని తన కృపాకటాక్షాలతో అనుగ్రహించారు. దాసభక్తుల నృత్యాలతోను, భజనబృందాల కోలాహలం, మంగళ వాయిద్యాల నడుమ తిరు మాడవీధులలో కడు రమణీయంగా స్వర్ణరథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి స్వర్ణ రథాన్ని లాగారు. స్వర్ణరథోత్సవాన్ని దర్శించడంవల్ల– లక్ష్మీదేవి కరుణతో సంపదలు, భోగభాగ్యాలూ; భూదేవి కరుణతో, సమస్తధాన్యాలూ, శ్రీవారికరుణతో సర్వశుభాలూ, సుఖాలూ చేకూరుతాయని భక్తుల విశ్వాసం స్వర్ణ రథోత్సవంలో టీటీడీ ఈవో ధర్మారెడ్డి దంపతులు, ఢిల్లీ స్థానిక సలహా మండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, జెఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సిఇ శనాగేశ్వరరావు, ఎస్ఇ–2 జగదీశ్వర్రెడ్డి, విజివో బాలిరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అర్హత మేరకు జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు

- జిల్లా కలెక్టర్



చిత్తూరు,సెప్టెంబర్ 23, మనం న్యూస్: జిల్లాలో అర్హత మేరకుజర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరుచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ లో అక్రిడిటేషన్ కమిటీ రెండవ సమావేశం నిర్వహించారు. అజెండా మేరకు అక్రిడిటేషన్ కార్డుల మంజూరు పై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ జీఓ. ఎం.ఎస్.38 నియమ నిబంధనల మేరకు వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, ఫ్రీలాన్స్, వెటరన్ జర్నలిస్టుల కు డిసెంబర్ 2024 వరకు కార్డులు మంజూరుచేస్తున్నట్లు తెలిపారు. జూన్ లో నిర్వహించిన మొదటి సమావేశం లో 293 మందికి అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేసినట్లు చెప్పారు. రెండో విడత అక్రిడిటేషన్ కార్డులకు ఆన్ లైన్‌లో అందిన దరఖాస్తు లను క్షుణ్ణంగా పరిశీలించి మంజూరు చేయడం జరిగిందన్నారు. జర్నలిస్టు ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రెండవ సమావేశం కు ప్రింట్ మీడియాలో పెద్ద, మధ్యమ దినపత్రిక లు, ఎలక్ట్రానిక్ మీడియా, కేబుల్ న్యూస్ ఛానెల్స్, చిన్న దినపత్రికలు, మాస పత్రికలు వెటరన్ జర్నలిస్టుల తరపున 120 దరఖాస్తులు అందినట్లు వివరించారు. నిబంధనలను, కమిటీ లో చర్చించిన మేరకు రెండవ విడత అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేస్తామన్నారు. ఈ సమావేశంలో కన్వీనర్ బి.పద్మజ, కమిటీ సభ్యులు హౌసింగ్ పీడీ పద్మనాభం, లేబర్ ఆఫీసర్ ఓంకార్ రావ్, డీసీహెచ్ఎస్ రాజశేఖర్ రెడ్డి, శివ ప్రసాద్, సురేంద్ర రెడ్డి, శ్రీకాంత్, వెంకటరత్నం లు పాల్గొన్నారు.

## ఉపాధి పనులపై సామాజిక తనిఖీ




తిరుపతి రూరల్, సెప్టెంబర్ 23, మనం న్యూస్: తిరుపతి రూరల్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం ఉపాధి హామీ పనులపై 17వ విడత సామాజిక తనిఖీ బహిరంగ సభను శనివారం ఎంపీడీవో డా.వెంకట నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా 2022-2023 సంవత్సరాల మధ్యకాలంలో మండలంలోని 34 గ్రామ పంచాయతీలలో జరిగిన మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని చేపట్టారు.ఇందులో భాగంగా పంచాయితీల వారిగా డిఆర్పీలు పనుల వివరాలను ఖర్చయిన మొత్తాన్ని కూడా జిల్లా ఉన్నతాధికారులకు నివేదికను చదివి వినిపించారు.తనిఖీలో రూ.15,372 అవినీతిని గుర్తించి రికవరీ కింద జరిమానా విధించారు. అనంతరం పిడి శ్రీనివాస్ ప్రసాద్, విజిలెన్స్ అధికారి భాగ్యలక్ష్మి,ఏపిడి పద్మలతలు ఉపాధిహామీ పథకం సిబ్బందికి పలు సూచనలు, సలహాలను తెలియజేశారు. ఉపాధి హామీ పనులను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని, పనులను నాణ్యవంతంగా చేయించి సకాలంలో కూలీలకు డబ్బులు చెల్లించాలన్నారు. ఈ సామాజిక తనిఖీ బహిరంగ సభలో జడ్పీటీసీ సభ్యురాలు రత్నమ్మ ,జిల్లా అంబుడ్స్ మెన్ రాసారాయ నాయుడు, ఏపిడి పద్మలత, ఎస్.ఆర్.పి ఆవులయ్య, ఏపీఓ మమత, డిఆర్పీలు, వివిధ గ్రామాల టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు విడుదల కావాలని పూజలు

- గాలి.మురళి నాయుడు




తొట్టంబేడు, సెప్టెంబర్ 23, మనం న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ శనివారం నాడు పూడి పంచాయతీ స్వర్ణముఖి నది ఒడ్డున వెలసివున్న అర్ధనారీశ్వర స్వామి ఆలయం నందు చంద్రబాబు నాయుడు త్వరగా విడుదల కావాలని ఆయన ఆరోగ్యం మెండుగా ఉండాలని స్వామి వారికి పూలాభిషేకం వారి కుటుంబ సభ్యులమీద అర్చనలు పూజ కార్యకమాలు జరిపించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు, వాణిజ్య విభాగం అధ్యక్షులు జలగం శేషమ నాయుడు, రైతుఉపాధ్యక్షుడు ప్రకాష్ నాయుడు, మాజీ ఎంపీటీసీ విజయ్ కుమార్ నాయుడు,సీనియర్ నాయకులు శంకర్ నాయుడు, బాల నాయుడు,వేణు నాయుడు, ఎస్సీ సెల్ నాయకులు పెంచలయ్య, ప్రభాకర్,సుబ్బయ్య,సురేష్ సుధాకర్ నాయుడు, గోపాల్ నాయుడు,చరణ్, చింతాల్ నాయుడు, వెంకట్రామ్ నాయుడు, చంద్రారెడ్డి,గోపి,లక్ష్మీపతి, వసంత నాయుడు, హేమాద్రి నాయుడు, అనంత నాయుడు, తదితరులు పాల్గొన్నారు

## అన్నా చెల్లెలిపై కత్తులతో దాడి

- పాతకక్షలతో ఘాతుకానికి పాల్పడిన ప్రత్యర్థులు
- సిటీయం సోమలగడ్డ ఎస్టీ కాలనీలో ఘటన



మదనపల్లి క్రైమ్, సెప్టెంబరు 23, మనం న్యూస్ : పాత కక్షల కారణంగా అన్నా చెల్లెలిపై ప్రత్యర్థులు కత్తులతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటన శనివారం మదనపల్లి మండలంలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి మదనపల్లి రూరల్ పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా వున్నాయి. సిటియం యానాదుల కాలనీకి చెందిన అన్నా చెల్లెలు శ్రీనివాసులు (45), చంద్రకళ(35) లకు అదే కాలనీకి చెందిన సాయి గంగాధర రావు., రంగనాథం. నవీన్, సాయిలతో ఇంటి స్థలం విషయమై పాత గొడవలు ఉన్నాయి. వినాయక చవితి పండుగ సందర్భంగా చందాల విషయమై ఇరు వర్గాల మధ్య గొడవ జరిగింది. ఈ గొడవ కాస్త తారా స్థాయికి చేరడంతో ప్రత్యర్థులు కత్తులు కర్రలతో దాడులు చేసి అన్న చెల్లెలైన శ్రీనివాసులు, చంద్రకళలతో పాటు మరికొందరిని చితకబాదారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన అన్న చెల్లెలు స్థానికులు చికిత్స నిమిత్తం మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని డాక్టర్లు చెప్పడంతో వారిని బెంగళూరుకి తరలించారు. ఘటనపై మదనపల్లి రూరల్ పోలీసులు కేతు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# పీఎంఈజీపి, ఉద్యమ్ లక్ష్యాల మేరకు మంజూరు గ్రౌండింగ్ వేగవంతం చేయాలి

- పరిశ్రమలలో నిబంధనల మేరకు భద్రతా ప్రమాణాలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలి
- జిల్లా కలెక్టర్



తిరుపతిటౌన్, సెప్టెంబర్ 23, మనం న్యూస్: పి.ఎం.ఈ.జి.పి రుణాలను, ఉద్యమ్ 2023-24 లక్ష్యాల మేరకు సకాలంలో మంజూరు, గ్రౌన్డింగ్ చేయాలని, పరిశ్రమలలో భద్రత ప్రమాణాలు నిబంధనల మేరకు అమలు చేయాలని, తదనుగుణంగా సంబంధిత అధికారులు తనిఖీలు చేయాలని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి అన్నారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డి.ఐ.ఈ.పి.సి). సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఉపాధి కార్యక్రమం (పి.ఎం.ఈ.జి.పి.) సమీక్షిస్తూ 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను లబ్దిదారుల నుండి అందిన దరఖాస్తులను పరిశీలిస్తే 268 యూనిట్ల లక్ష్యానికి గాను 284 యూనిట్లు మంజూరు చేయగా 137 గ్రౌండింగ్ అయ్యాయని మిగిలిన వాటి మంజూరు కొరకు తరిత గతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్హత మేరకు సత్వరమే యూనిట్లు మంజూరు, పెండింగ్ దరఖాస్తుల గ్రౌన్డింగ్ చేయాలని, ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశించబడిన లక్ష్యాలను చేరుకునేలా ప్రణాళికా బద్ధంగా పనిచేయాలని సూచించారు. మీసేవ ఎంఎస్ఎంఈ ఉద్యం రెజిస్ట్రేషన్స్ పీడీ, డిఆర్‌డిఏ పీడీ,మెప్మాలతో సమన్వయము చేసుకొని లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు.సింగిల్ డెస్క్ విధానంలో ఏప్రిల్ 2023 నుండి 380 పరిశ్రమలకు గాను 336 అనుమతులు ఇచ్చామని మరో 36 పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. పరిశ్రమల పరిశీలన కమిటీకి అందిన మేరకు 11 పరిశ్రమలకు ప్రోత్సాహకాలు రూ. 1.00 కోట్లు అందించడానికి నేడు ఆమోదం తెలిపారు. పెట్టుబడి సబ్సిడీ 8, విద్యుత్ సబ్సిడీ 2, సేల్స్ టాక్స్ 1 యూనిట్లకు ఆమోదించారు. క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం ఏర్పేడు మండలం మధవమాల కింద వుడ్ కార్వింగ్ క్లస్టర్, కాపర్ వేజెల్స్ క్లస్టర్ ఎర్రమరెడ్డి పాలెం, రేణిగుంట మండలం, వెంకటగిరి శారీ ప్రింటింగ్ మరియు డైయింగ్ క్లస్టర్, నారాయణవనం పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటుకు చేపట్టిన చర్యల పురోగతిపై సమీక్షించి వేగవంతం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా అధికారులు వివరిస్తూ ప్రింటింగ్ క్లస్టర్ తిరుపతికి గాను రాష్ట్ర స్థాయి ఆమోదం పొంది ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి ఆమోదం కొరకు పంపారని తెలిపారు. తిరుపతి జిల్లా నుండి పరిశ్రమల ఉత్పత్తుల ఎగుమతులు 2023-24 సంవత్సరంలో జూన్' 23 నాటికి 3033.74 కోట్లుగా ఉందని వివరించారు. జిల్లాలో పరిశ్రమలు భద్రత ప్రమాణాలు అమలు చేయాలని, ప్రమాదాల నివారణకు తరచూ సంబందిత అధికారులు సేఫ్టీ మెజర్‌మెంట్ పై అవగాహన కల్పించి తప్పని సరిగా నిబంధనల మేరకు అమలు జరిగేలా చూడాలని ఆదేశించారు. అధికారులు వివరిస్తూ 500 మందికి పైన కార్మికులు పనిచేస్తున్న 25 పరిశ్రమలను తనిఖీ చేశామని పరిశ్రమలో మెరుగైన చర్యలకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. పరిశ్రమలకు సంబందించిన అనుమతులు వివిధ శాఖల అధికారుల వద్ద ఉన్న పెండింగ్ అంశాలు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో ఏపిఐఐసి తిరుపతి ద్వారా భూమి కేటాయించబడిన 146 పరిశ్రమలు మరియు నాయుడుపేట స్పెషల్ జోన్ ద్వారా భూమి కేటాయించబడిన 70 పరిశ్రమలు వివిధ దశలలో వున్నాయి అని, త్వరితగతిన ఉత్పత్తులు ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ కు మార్కెటింగ్ సౌకర్యం కల్పనకై జిల్లా లోని వివిధ భారీ పరిశ్రమలు మరియు సంస్థలతో ఒప్పందాలు జరిగేలా, డి ఆర్ డి ఎ మెప్మ పిడిలతో సమన్వయంతో చర్యలు చేపట్టాలని కోరారు.పి ఎం విశ్వకర్మ యోజన పథకం లబ్దిదారుల రిజిస్ట్రేషన్ వాటి ప్రాసెస్ లబ్ధిదారులకు అవగాహన కల్పించి లక్ష్యాల మేరకు సకాలంలో గ్రౌండింగ్ జరిగేలా క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రతాప్ రెడ్డి, జోనల్ మేనేజర్ ఏపిఐఐసి తిరుపతి చంద్రశేఖర్, ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ రామకృష్ణ రెడ్డి, పీడీ, డిఆర్‌డిఏ జ్యోతి, జిల్లా అగ్నిమాపక అధికారి రమణయ్య, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ నరేంద్రబాబు, తదితర అధికారులు, వివిధ పరిశ్రమల ప్రతినిధు లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసిటీలో అలరించిన ప్రాస మణి పద ప్రవాహం

శ్రీసిటి, సెప్టెంబర్ 23, మనం న్యూస్: శ్రీసిటీ ఆధ్యాత్మిక సాహిత్య వేదిక శ్రీవాణి ఆధ్వర్యంలో శనివారం స్థానిక శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం వద్ద నిర్వహించిన సాహిత్య కార్యక్రమంలో ప్రాస మణిగా వాసికెక్కిన అన్నదాత మణి పద ప్రవాహ ప్రదర్శన ప్రేక్షకులను విశేషంగా అలరించింది. 'ప్రకృతి ఒడిలో పరిశ్రమలు' అనే అంశంపై పాటలు, పద్యాలు, ఛలోక్తులతో ప్రాసయుక్తంగా సాగిన ఆయన ఉపన్యాసం అందరినీ ఆకట్టుకుని ప్రేక్షకుల నుండి నవ్వులు పూయించేలా చేసింది. ఆయన ప్రసంగానికి ముగ్దులైన ప్రేక్షకులు ఆద్యంతం కరతాళధ్వనులతో ప్రాస మణిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ప్రాస మణికి కృతజ్ఞతలు తెలుపుతూ.. సాహిత్యంతో పాటు 'నవ్వే ఔషదం' అనే సామెతను పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించాం అన్నారు. తన ప్రసంగంలో వివేకవంతమైన పదజాలం, ఉల్లాసమైన భావజాలం, ఆకర్షణీయమైన అనుకరణలు మరియు ప్రాసలతో ప్రేక్షకులను ఆకర్షించిన ప్రాస మణి నైపుణ్యాన్ని ఆయన అభినందించారు. గ్రామీణ తెలుగు యాసతో చమత్కారమైన, ప్రాసతో కూడిన ప్రతిభావంతమైన ఈయన ప్రసంగం సనాతన ధర్మం యొక్క ఔన్నత్యం, కుటుంబ సంబంధాలు, సమాజ హితం మొదలైన అంశాలను ఊటంకిస్తూ చక్కని సందేశాన్ని ఇస్తున్నదన్నారు.




### వర్ధమాన చిత్రకారిణికి సత్కారం

చిత్రలేఖనంలో అద్భుత ప్రతిభ కనబరిచిన స్థానిక అకార్డ్ స్కూల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని త్రిపురాంతకం ప్రియా సుదర్శినిని డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి సత్కరించారు. ఆమె ప్రతిభను కొనియాడుతూ జ్ఞాపికను బహూకరించారు.

## జనసేన జిల్లా సమావేశంలో పాల్గొన్న కోట వినుత




శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 23, మనం న్యూస్ : శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, జనసైనికులతో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు అధ్యక్షతన, జిల్లా అ ధ్యక్షులు హరి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశం లో శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా పాల్గొన్నారు. సమావేశంలో క్షేత్ర స్థాయి నాయకులకు రానున్న ఎన్నికల్లో అధికారంలోకి రావడానికి అనుసరించాల్సిన వ్యూహాలను నాగబాబు, జాతీయ మీడియా ప్రతినిధి, కాన్ఫ్లిక్ట్ మేనేజ్మెంట్ హెడ్ అజయ్ కుమార్ నాయకులకు దిశ నిర్దేశం చేశారని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని మండల అధ్యక్షులు, జిల్లా కార్యదర్శులు, మండలపట్టణ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, జనసైనికులు పాల్గొన్నారని తెలిపారు.

## టిప్పర్ ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు

- ఒకరి పరిస్థితి విషమం



మదనపల్లి క్రైమ్, సెప్టెంబరు 23, మనం న్యూస్: టిప్పర్ ఢీకొని ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసుల కథనం మేరకు.. మదనపల్లె పట్టణం రామారావు కాలనీకి చెందిన నాగార్జున, చక్రపాణిలు ద్విచక్రవాహనంలో శనివారం పట్టణంలో వెళుతుండగా కదిరి రోడ్డులో ఎదురుగా వస్తున్న టిప్పర్ లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. గమనించిన స్థానికులు క్షతగాత్రులను జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇందులో నాగార్జున పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతికి రెఫర్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అవినీతి మరక అంటించే ప్రయత్నం

- అరాచక పాలనకు రోజులు దగ్గరపడ్డాయ్
- మోకాళ్లపై కూర్చుని నిరసన తెలుపుతున్న నాయకులు
- ఓటరు జాబితా పై కూడా దష్టి పెట్టాలి
- టిడిపి ఇన్చార్ తిక్కారెడ్డి



మంత్రాలయం, సెప్టెంబర్ 23, మనం న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు అవినీతి మరకలు అంటించే ప్రయత్నాలు వైకాపా చేస్తోందని మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ తిక్కా రెడ్డి పేర్కొన్నారు. శనివారం చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసన కు వ్యతిరేకంగా కౌతాళం మండలం క్లస్టర్, యూనిట్, బూతు ఇన్ చార్జ్ లు రీలే నిరహా?ర దీక్ష మద్దతు తెలిపే దీక్షకు కూర్చున్నారు. అంతకు ముందు జాతి పీత మహా?త్మగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు పై ఎన్ని అక్రమ కేసులు పెట్టిన, తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు బయపడే ప్రసక్తే లేదు అని మా నాయకుడు చంద్రబాబు కడిగిన ఆణిముత్యం లా బయటికి వస్తారని అన్నారు. త్వరలోనే ఎన్నికల రానున్న నేపథ్యంలో ఓటర్ జాబితా పై కూడా క్లస్టర్లు, ఆయా మండల నాయకులు దష్టి పెట్టాలన్నారు. దీక్షలో కూర్చున్న నాయకులు మోకాళ్లపై కూర్చుని వినూత్నంగా నిరసన తెలిపారు. కౌతాళం క్లస్టర్లు అడివప్ప గౌడ్, వెంకటపతి రాజు, కోట్రేష్ గౌడ్, వెంకటరెడ్డి, రమేష్ గౌడ్,కురుగోడు,టిపుసుల్తాన్,కాత్రికి చంద్ర, సిద్ధు, గోపాల్ నాయక్,ఉమేష్,మంజునాత్ డేని, గోట్టయ్య, కావాలి ఈరప్ప, దుద్ది ఉసేని,హల్వి ఉసేని, మల్లప్పగౌడు,మునన్న గౌడ్,దేవన్న గౌడ్, రంగస్వామి, రహ్మాన్,తిరుమల రెడ్డి,గురుస్వామి, ఆదేప్ప, సోము, రమేష్, డేవిడ్ తో పాటు అన్ని బూతు ఇన్ చార్జ్లు, తదితరులు కుర్చున్నావారు. దీక్షలో కూర్చున్న నాయకులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.ఈ కార్యక్రమంలో దూదేకుల సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారులు సాయిబాబా, మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి ఉమర్ సాబ్,బిసి సీనియర్ నాయకులు వక్రాని వెంకటేశ్వర్లు, నాడిగేని అయ్యన్న,బిసి సెల్ అధ్యక్షులు మాధవరం అమర్నత్ రెడ్డి, తెలుగు యువత కోసిగి మండలం అధ్యక్షులు నాడిగేని మహదేవ్,చిన్న భూంపల్లి మాజీ సర్పంచ్ నరసింహులు, చిలకలడోణ హనుమంతు, అశోక రెడ్డి, తెలుగు యువత జిల్లా మీడియా కోర్డినేటర్ విజయ రామిరెడ్డి, పవన్ కూమర్, సూగురు బాస్కర్ రెడ్డి, బెళగల్ గుండేష్, ఉసేని,యస్ సి సెల్ నాయకులు మారేప్ప, యోబు, జోజి, ఐటిడిపి సల్మాన్ రాజు, నీలకంఠ, చిదానంద, విరేష్, పాల్గొన్నారు.

## పెండింగ్ ఫార్మ్స్ డిస్పోజ్ చేసేలా చర్యలు చేపట్టండి

- పాణ్యం నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య



కర్నూలు, సెప్టెంబరు, 23,మనంన్యూస్ : పెండింగ్ ఫార్మ్స్ త్వరితగతిన డిస్పోజ్ చేసేలా చర్యలు చేపట్టాలని పాణ్యం నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి మరియు జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య ఏఈఆర్ ఓలను ఆదేశించారు.శనివారం జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో పాణ్యం నియోజకవర్గ రాజకీయ పార్టీ ప్రతినిధులతో స్పెషల్ సమ్మరీ రివిజ న్-2024పై పాణ్యం నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి మరియు జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పాణ్యం నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి మరియు జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఫార్మ్స్ 6, 7, 8 నందు వచ్చిన క్లెయిమ్స్ ను కూడా రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలపాలన్నారు. ఎక్కడైనా నూతన పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాల్సి వస్తే అందుకు తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఓటర్ల జాబితాలో రెండు శాతం కంటే ఎక్కువ ఆడిషన్స్ చేసిన వాటిని పూర్తిస్థాయిలో పరిశీలించాలన్నారు. ఫార్మ్ 6 పరిశీలనకు సంబంధించి దరఖాస్తుదారుని చిరునామా కోసం ఆధార్ కార్డ్, వయసు నిర్ధారణ కోసం పదవ తరగతి ఉత్తీర్ణత సర్టిఫికెట్ ను, ఫార్మ్ 7 కు సంబంధించి ఓటర్ చనిపోయి ఉంటే తప్పనిసరిగా మరణ ధ్రువీకరణ పత్రాన్ని తీసుకోవడంతో పాటు, డెత్ సర్టిఫికెట్ లేకపోతే ఇరుగుపొరుగు వారితో వివరాలు సేకరించి పంచనామా సిద్ధం చేసుకోవాలన్నారు, ఫార్మ్ 8 ద్వారా దరఖాసుదారుడు ఏవైనా మార్పులు చేర్పులు చేసుకోవాలంటే అందుకు తగిన జత చేయాలన్నారు.వైఎస్సార్ సిపి పార్టీ ప్రతినిధి మాట్లాడుతూ కొంత మంది బిఎల్ఓలు పూర్తి స్థాయిలో పరిశీలించకుండా జాబితా నుండి తొలగిస్తున్నారని తెలుపగా, జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ అలా జరిగే అవకాశం లేదని ప్రతి ఒక్క డిలిషన్‌ను కూడా పరిశీలించడం జరుగుతుందన్నారు. సమావేశంలోవైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి హనుమంత్ రెడ్డి, సురేష్, కల్లూరు తహశీల్దార్ రమేష్ బాబు, ఓర్వకల్లు తహశీల్దార్ శివ రాముడు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన రిటైర్డ్ ఉద్యోగి అబ్దుల్ రజాక్‌కి ప్రదీప్ రెడ్డి నివాళి



మంత్రాలయం, సెప్టెంబర్ 23,మనం న్యూస్ : నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయం కు చెందిన సిడబ్ల్యూసి రిటైర్డ్ ఉద్యోగి ముల్లా అబ్దుల్ రజాక్ శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మతి చెందాడు. విషయం తెలుసుకున్న వైకాపా యువజన నాయకులు వైప్రదీప్ రెడ్డి శనివారం మతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యుల ను పరామర్శించారు. వీరితో పాటు వైకాపా మండల అధ్యక్షులు భీంరెడ్డి, మంత్రాలయం సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వీరి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ కోసం ప్రతిపాదనలు

- జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ డా.జి. సృజన

కర్నూలు, సెప్టెంబరు 23, మనం న్యూస్ : కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా.జి సజన పేర్కొన్నారు.శనివారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ, ఇతర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం 2,184 పోలింగ్ స్టేషన్లు ఉండగా వాటికి అదనంగా 2 కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు వచ్చాయన్నారు. 112 పోలింగ్ స్టేషన్లకు లొకేషన్ మార్పుకు, 336 పోలింగ్ స్టేషన్ లకు పేరు మార్పుకు ప్రతిపాదనలు చేశారని కలెక్టర్ పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ ప్రక్రియ గురించి రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించారు. పోలింగ్ స్టేషన్ల మార్పుకు సంబంధించి ఏవైనా సూచనలు ఉంటే తెలియ చేయవచ్చని, వాటిని ఈఆర్వోలు పరిశీలించి తగిన నివేదికలు ఇస్తారని కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు.. పోలింగ్ స్టేషన్లు



సాధ్యమైనంత వరకు ప్రభుత్వ భవనాల్లో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పోలింగ్ స్టేషన్ లలో ర్యాంప్, టాయ్లెట్ విత్ రన్నింగ్ వాటర్, కరెంట్ ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. కుటుంబంసభ్యులందరూ ఒకే పోలింగ్ స్టేషన్ లో ఓటు వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు. సమావేశంలో జిల్లా రెవె



న్యూ అధికారి మధుసూదన్ రావు, బిఎస్పి జిల్లా ఇంఛార్జి జి. అరుణ్ కుమార్, బిజెపి పార్టీ ప్రతినిధి నరసింహవర్మ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి అలీ ఖాన్, తెలుగుదేశం పార్టీ జనరల్ సెక్రెటరీ ఎల్.వి. ప్రసాద్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సుధాకర్ బాబు, కమ్యూనిస్ట్ పార్టీ కార్యదర్శి ఎం.రాజశేఖర్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళీ తదితరులు పాల్గొన్నారు.

## కెజిబి విస్కూల్‌ను ఆకస్మికంగా సందర్శించిన ఏపిడి



గోనెగండ్ల, సెప్టెంబర్ 23, (మనం న్యూస్) : గోనెగండ్ల మండల కేంద్రమైన కస్తూర్బా గాంధీ స్కూల్లో ఉదయం 8 గంటలకు జిల్లా ఏపీడి వేణుగోపాల్ తనిఖీ నిర్వహించారు. పిల్లలకు పెట్టిన టిఫిన్‌ను పరిశీలించారు మెనూ ప్రకారమే వడ్డించారని తెలిపారు స్కూల్ సమయము అయినా కూడా స్కూలుకు టైంకు రాని ఇద్దరు ఉపాధ్యాయినీలకు గట్టిగా హెచ్చరించారు నాడు నేడు పనుల్లో ఎలాంటి అవకతవకలకు వీలులేదని మెటీరియల్ మొత్తం గవర్నమెంట్ సప్లై చేస్తుందని అవినీతి జరిగే అవకాశమే లేదని, ఒకవేళ అవినీతి జరిగిందని ఎవరైనా నిరూపిస్తే గట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు. లాస్ట్ ఇయర్ టెన్త్‌లో రిజల్ట్స్ సరిగ్గా లేదని, అందుకు కారణం, రెగ్యులర్ టీచర్స్ దొరకక.టెంపర్వరి టీచర్స్ తోనే క్లాసులు చెప్పడంతో ఇబ్బందులు తలెత్తియని ఈసారి ఆఅవకాశం లేకుండా ముందుగానే రెగ్యులర్ టీచర్లను నియమించామని. ఈ సంవత్సరం తప్పకుండా మంచి మార్కులు వస్తాయని ఆశిస్తున్నానని తెలిపారు. పాఠశాలలోని రికార్డులను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓలు రామాంజనేయులు, నీలకంఠలు, మండల ఇంజినీరింగ్ ఏ ఈ, కెజిబివి ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు, స్కూలు సిబ్బంది పాల్గొన్నారు.

## తిక్కా రెడ్డి దీక్షకు గుంటూరు మహిళలు మద్దతు



మంత్రాలయం, సెప్టెంబర్ 23, మనం న్యూస్ : మంత్రాలయంలో చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా మంత్రాలయం టిడిపి ఇంచార్ తిక్క రెడ్డి రిలే నిరాహార దీక్ష 12వ రోజుకు చేరుకుంది .రాఘవేంద్ర కూడలి వద్ద గుంటూరు చెందిన మహిళలు రాణి, కష్ణకుమారి, లక్ష్మిలు నిరాహార దీక్ష వద్దకు చేరుకొని చంద్రబాబు అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరావతి రాజధాని నిర్మాణానికి 18 ఎకరాల భూమి ని ఇచ్చామన్నారు. మా పిల్లల భవిష్యత్తు బాగుంటుందని ఉద్దేశంతోనే ఆనాటి ముఖ్యమంత్రికి మా పొలాలు ఇచ్చామని, జగన్ ప్రభుత్వం అధికారంలో వచ్చాక ఆంధ్రప్రదేశ్ రాజధాని ఏదో తెలియక ప్రజలు తికమక పడుతున్నారన్నారు. ఇలాంటి సైకో ముఖ్యమంత్రి త్వరగా దిగిపోవాలని రాఘవేంద్ర స్వామిని వేడుకున్నామని అన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుని అరెస్టు చేయడం దారుణమన్నారు. వచ్చేసారవత్రిక ఎన్నికల్లో వైకా ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి కౌతాళం మండలం క్లస్టర్లు, అడివప్ప కొట్టేసి గౌడ్ టిప్పు సుల్తాన్ కురుగోడు టిడిపి నాయకులు అశోక్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, కష్ణమోహన్ రెడ్డి, వట్టప్ప నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## ఉరుకుంద ఈరన్న సన్నిధిలో శరణ్యా స్వామి



కౌతాళం, సెప్టెంబర్ 23, (మనం న్యూస్) : కౌతాళం మండలం ఉరుకుంద గ్రామంలో వెలిసిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ నరసింహ ఈరన్న స్వామిని కర్ణాటక రాష్ట్రం కాటిగి తాలూకా దీవెనహళ్లి నాగన్న కళ్ళు గ్రామానికి చెందిన శరణ్య స్వామి శనివారం శ్రీ నరసింహ ఈరన్న సన్నిధిలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంశ పరంపరంగా మేము రోగులకు మందులు ఇస్తామని అలాగే వైదిక రత్న మరియు పుణ్య ప్రవచనాలు కూడా భక్తులకు తెలుపుతామని ఇవన్నీ తెలుసుకున్న తమిళనాడు ప్రభుత్వం తనకు డాక్టరేట్ ప్రకటించిందని తెలిపారు. అందులో భాగంగానే ఈరోజు స్వామి వారిని దర్శించుకుని మొక్కలు తీర్చుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వదులుకుంటా పంపరెడ్డి తాత మరియు నాగిరెడ్డి,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోజువారీ గ్రౌండ్ ట్రూతింగ్ లక్ష్యాలను సాధించాలి

- టెలి కాన్ఫరెన్స్ లో తహశీల్దార్ లను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన

కర్నూలు, సెప్టెంబర్ 23,మనం న్యూస్ : గ్రౌండ్ ట్రూతింగ్‌కి సంబంధించి రోజువారీ నిర్దేశించిన లక్ష్యాలను సాధించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సజన టెలి కాన్ఫరెన్స్‌లో తహశీల్దార్‌లను ఆదేశించారు. శనివారం ఉదయం మండల స్పెషల్ ఆఫీసర్‌లు, ఎంపీడీఓలు తదితరులతో రీసర్వే, హౌసింగ్, ఉపాధి పనులు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ హక్కు పత్రాల పంపిణీ కి సంబంధించి ఓర్వకల్ మండలంలోని లొద్దిపల్లి గ్రామం, గూడూరు మండలం జూలకల్లు గ్రామం, సి. బెళగల్, కర్నూలు రూరల్‌లో ఎక్కువ శాతం పెండింగ్‌లో ఉన్నాయని, సోమవారం సాయంత్రం నాటికి ఈ ప్రక్రియ పూర్తి చేయాలని సంబంధిత మండల తహసిల్దార్లను అదేశించారు. హౌసింగ్ కి సంబంధించి బిలో బేస్మెంట్ లెవెల్ స్థాయి నుండి బేస్మెంట్ లెవెల్ స్థాయికి, బేస్మెంట్ లెవెల్ స్థాయి నుండి కంప్లీషన్ స్థాయికి సంబంధించి ఆప్షన్ 3 కింద నిర్మిస్తున్న కాంట్రాక్టర్‌లతో ఎంపిడిఓ, హౌసింగ్ ఏఈలు శనివారం సమావేశాలు నిర్వహించుకోవాలని, అదే విధంగా ఎంపిడిఓ, హౌసింగ్ ఏఈ ప్రతి రోజు కాంట్రాక్టర్ లతో మాట్లాడి పనులలో పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు..సమావేశాలు నిర్వహించడంతో పాటు దగ్గరలో ఉండే ఒక పెద్ద లేఅవుట్ ను తనిఖీ చేయాలన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు సరిగ్గా స్పందించడం లేదనే ఫిర్యాదులు వస్తున్నాయని, ఫిర్యాదులు రాకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి చెత్త సంపద తయారీ కేంద్రాలకు సంబంధించి స్థల సమస్య ఉంటే, వాటి వివరాలను అందజేయాలని డ్వామా పిడిని కలెక్టర్ ఆదేశించారు.జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న స్టోన్ ప్లాంటేషన్ పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్లను ఆదేశించారు. రైతుల నుండి ఫిర్యాదులు రాకుండా రైతుల సమక్షంలోనే గ్రౌండ్ ట్రూతింగ్ చేయాలన్నారు. 9 (2) నోటీస్ ఇచ్చిన తర్వాత వారితో సంతకం తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కొంతమంది రైతులకు కొలతలకు సంబంధించి అభ్యంతరం ఏ విధంగా చేయాలో తెలియకపోవచ్చు కనుక వారికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే 10(2) నోటీస్ ద్వారా అభ్యంతరాలు అప్పీల్ చేసుకోవచ్చని వారికి తెలియచేయాలని సూచించారు.. 10(2) నోటీస్ స్వీకరించి ఖచ్చితంగా సంతకం తీసుకోవాలన్నారు.టెలికాన్ఫరెన్స్లో ఆర్డీవోలు, తహశీల్దార్లు, ఎంపిడిఓలు, మండల స్పెషల్ ఆఫీసర్లు ,హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానం అమలయ్యేదాకా పోరాడుతాం

కర్నూలు, సెప్టెంబర్ 23. మనం న్యూస్ : ఎపిసిపిఎస్ ఇ ఎలి సాయంత్రం 5 గంటలకు ఫాప్టో మరియు ఎపిసిపిఎస్ ఇ ఎ. అదర్వ్యంలోకర్నూలు జిల్లా కలెక్టరేట్ ముందు గాంధీ విగ్రహము ఎదుట జిపిఎస్‌కు వ్యతిరేకంగా నినాదాలతో నిరసన ప్రదర్శన జరిగింది .ఈ కార్యక్రమము నకు కర్నూలు జిల్లా ఆప్తా ప్రధాన కార్యదర్శి సేవాలల్ నాయక్ అధ్యక్షత వహించారు. రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షన్లకు సంబంధించి ప్రస్తుతం ముఖ్యమంత్రి ఆనాడు ప్రతిపక్ష నేతగా ప్రజా సంకల్ప యాత్రలో గల్లి గల్లిన మేము అధికారంలోకి వస్తే ఒక వారం లోపే సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చి ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చి అధికారంలోకి వచ్చి ఇప్పటికి నాలుగున్నర సంవత్సరాలు అవుతున్నప్పటికీ కమిటీలతో కాలయాపన చేసి చివరకు జిపిఎస్‌ను అమలు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోకుండా మంత్రి మండలి ఆమోదాన్ని తెలపడాన్ని రాష్ట్ర ఫ్యాప్టో కో చైర్మన్ కే. ప్రకాష్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జీ హదయ రాజు ,జిల్లా ఫ్యాప్టో చైర్మన్ సెక్రటరీ జనరల్ ఎస్. గోకారి జీ. తిమప్పలు, రాంభూపాల్ రెడ్డి ఎపిసిపిఎస్ ఇ ఏ రాష్ట్ర కార్యదర్శి మరియు లింగా రెడ్డి ఎపిసిపిఎస్ ఎ జిల్లా గౌరవ అధ్యక్షుడు తీవ్రంగా ఖండించారు. కర్నూల్ తాలూకా ఫ్యాప్టో ఆధ్వర్యంలో సాయంత్రం కలెక్టరేట్ వద్ద గాంధీ విగ్రహం దగ్గర జరిగిన నిరసన ప్రదర్శనలో వారు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మేము అధికారంలోకి వచ్చిన ఒక వారం లోపే సిపిఎస్ ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమల్లోకి తెస్తా మని హామీ ఇచ్చి ఎన్నికల మేనిఫెస్టోలో చేసి రాష్ట్రంలో ఉన్నటువంటి ఉ ద్యోగులు ఉపాధ్యాయులతో ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చి నా లుగు సంవత్సరాలూ గడుస్తున్నప్పటికీ సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్ నుఅ మలు చేయకుండా దాన్ని స్థానంలో దుర్మార్గమైన జిపిఎస్‌ను తెస్తూ మం త్రి మండలి ఆమోదాన్ని తెలిపి శాసనసభలో బిల్లు పెడతా మనడాన్ని ఫ్యాప్టో తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, ఎన్నికల ముందు ఎటువంటి హామీలు ఇవ్వకుండానే రాజస్థాన్ చత్తీస్గడ్ పంజాబ్ హిమాచల్ ప్రదేశ్ సిక్కిం తదితర రాష్ట్రాలు ఆయా రాష్ట్రాల్లో ఉద్యోగులు ఉపాధ్యాయుల భద్రత కొరకు సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేశారన్నారు. అక్కడ అమలుకు సాధ్యమైనటువంటిది ఇక్కడ ఎందుకు సాధ్యం కాదని ప్రశ్నించారు. ఏరు దాటే వరకు రాజన్న ఏరు దాటిన తర్వాత బోడి మల్లన్న అన్నట్లుగా ఈ రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారం ఉందన్నారు.శాసనమండలిలో బిల్లు పెట్టిన రోజునే కలిసివచ్చే అన్ని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో కలి




సి అసెంబ్లీ ముట్టడికైనా వెనకాడబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ విధానంను వ్యత్రిరేకిస్తూ 25 వ తేది రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కలెక్టరేట్ లకు చలో కలక్టరేట్ కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది.దీనికి జిల్లా వ్యాప్తంగా అందరు ఉద్యోగ ఉపాధ్యా యులు తరలి వచ్చి మన ఆకాంక్షను ప్రభుత్వమునకు తెలియచేయాలి. మొండిగా ప్రభుత్వం జిపిఎస్‌కు బిల్లుకు శాసనసభల్లోలో ఆమోదం తెలిపితే రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో ఉన్నటువంటి 13 లక్షల ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లు వారి కుటుంబాలు మొత్తం 70 లక్షల మంది ఓటర్లు ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఉద్యోగ, ఉపాధ్యాయులు వారి సమస్యలు పిఆర్సి బకాయిలు డిఏ బకాయిలు జెడ్పిపిఎఫ్ ఏపీజిఎల్ఐ రుణాలుఫైనల్ చెల్లింపులు సరెండర్ బిల్లుల మంజూరు కొరకు ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా నిరసనలు ,ధర్నాలు , ఏర్పాటు చేయబోతే అక్రమంగా గహనిర్బంధం చేయడం, అరెస్టులు చేయడం, బైండోవర్ కేసులు పెట్టడం ప్రజాస్వామ్య పద్ధతిలో ఉన్న ప్రభుత్వాలకు తగదన్నారు. ఈ ప్రభుత్వం కూడా నిరసనలు ధర్నాలు సమావేశాలు ఏర్పాటు చేసుకుని అధికారంలోకి వచ్చినామన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు ఈ సమావేశంలో ఫ్యాప్టో సభ్య సంఘం నాయకులు యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ జయరాజు ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి పికే జనార్దన్ ఏపీటీఎఫ్ 257 జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రంగన్న ఏపీటీఎఫ్ 1938 జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇస్మాయిల్ మర్యానందం, అప్టా నాయకులు మధుసూదన్ రెడ్డి, రాజాసాగర్, రఫీ, రాజేష్ డిటిఎఫ్ నుండి రోషన్న, సుబ్బరాయుడు ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి శ్రీనివాస్ యాదవ్, వై నారాయణ బిటి ఏ నుండి అధ్యక్ష ప్రధాన వి కార్యదర్శులు బి భాస్కర్ సుధాకర్ ఏపీ సిపిఎస్ ఈ ఏ నుండి శ్రీనివాస రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి,మురళి నాయక్, రమణ, తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి




నందికొట్కూరు టౌన్, సెప్టెంబర్ 23 (మనం న్యూస్) : రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని శనివారం రాష్ట్రవ్యాప్తంగా ఏపీ మున్సిపల్ వర్కర్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీసు నందు కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు.కార్మికుల సమస్యలను పరిష్కరించాలని అనంతరం మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం ఇవ్వాలని ఇచ్చిన పిలుపులో భాగంగా స్థానిక నందికొట్కూరు మున్సిపాలిటీ కార్యాలయం ముందు ఏఐటియుసి కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు వి రఘురామమూర్తి మాట్లాడుతూ. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్రలో చేసిన వాగ్దానం మొదటి సంతకం మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించే విధంగా తొలి సంతకం పెడతానని హామీ ఇచ్చారు కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణాలలో ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ మున్సిపల్ కార్మికులు నగరాన్ని నిత్యం శుభ్రంగా ఊడుస్తు కార్మికులు అనారోగ్య పాలవుతున్నారు.వారి సమస్యలను పరిష్కరించాలని, రాష్ట్రవ్యాప్తంగా నిత్యావసర ధరలు పెరుగుతున్నప్పటికీ వాటికి అనుగుణంగా కార్మికుల వేతనాలను పెరగకపోవడం చాలా బాధాకరం సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలయ్యే విధంగా కార్మికులకు నెలకు 26 వేల వేతనం మంజూరు చేయాలని, మున్సిపల్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని అయన అన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 27వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు సమ్మె నిర్వహించారు ఈ సమ్మె సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి సమస్యలను పరిష్కరిస్తానని చెప్పి నేటికీ 90 రోజులు కావస్తున్న సమస్యల పరిష్కారం చేయలేదు దానికి నిరసనగా శనివారం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం చేపట్టారు ఈ సమస్యల పైన రాష్ట్ర ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలని సానిటరీఇన్స్పెక్టర్కు వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది ధర్నా కార్యక్రమానికి సంఘీభావంగా ఐ ఎఫ్ టి యు నాయకులు గోవింద్ మద్దతు తెలిపారు.ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ నాయకులు ఎస్ హరికష్ణ, నాగన్న, రాజు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు మహానంది దినేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి

- ఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి



వెల్దుర్తి, సెప్టెంబర్ 23, మనం న్యూస్ : చదువుతోనే బాలికలకు బంగారు భవిష్యత్తు ఉంటుందని, కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని ఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని శనివారం స్థానిక బాలికల జెడ్పీహైస్కూల్లో హెచ్ఎం చంద్రావతి ఆధ్వర్యంలో పదవ తరగతి బాలికలు, వారి తల్లితండ్రులతో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిధిగా హాజరైన ఎస్ఐ మాట్లాడుతూ రాబోవు పదవ తరగతి పరీక్షలకు ఇప్పటి నుంచే ప్రిపరేషన్ మొదలవ్వాలన్నారు. క్రమశిక్షణతో కూడిన చదువుకు మించిన ఆస్తి లేదని. భవిష్యత్తులో ఐశ్వర్యం నుంచి దేనినైనా మంచి చదువుతో సాధించుకోవచ్చన్నారు. ఫోన్ ఇతరత్రా ఆకర్షణలు మాని శ్రద్ధగా చ దువుకోవాలన్నారు. బాల్య వివాహాలు, రేగింగ్, ఈవ్ టీజింగ్ ఇతర త్రాలతో జరిగే దుష్పరిణామాలు, వాటి నియంత్రణకు తాము తీసుకునే చర్యలపై అవగాహన కల్పించారు. ప్రణాళికా బద్ధంగా చదువుకు నే విధానాలను ఉదాహరణలతో వివరించారు. బాలికల చదువుకు ఆటంకం కలిగించే ఎలాంటి చర్యలను ఉపేక్షించమని. ఏ చిన్న సమస్య అయినా తమ టీచర్లను లేక తమను సంప్రదించాలన్నారు. హెచ్ ఎం మాట్లాడుతూ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో తాము విద్య అందిస్తున్నామని, తల్లితండ్రులు సైతం సహకరించాలని, ప్రోత్సహించాలని, తమ పిల్లలు ఏం చదువుతున్నది ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలని, ఇంటి వద్ద సైతం చదివించాలని కోరారు. అతిధిగా హాజరైన ఎస్ఐను సన్మానించారు. అనంతరం ఏపీ గ్రీన్ కాప్స్, లైఫ్ ఆధ్వర్యంలో ఎస్ఐ, హెచ్ఎం, ఉపాధ్యాయినులు, బాలికలు, తల్లితం డ్రులు పాఠశాల ఆవరణలో మొక్కను నాటారు. పర్యావరణ పరిరక్ష ణపై అవగాహన కల్పించారు.

## రేపు కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో ''స్పందన''

- మండల, డివిజన్,మునిసిపల్ కార్యాలయాల్లో కూడా స్పందన ప్రజల నుండి వినతుల స్వీకరణ
- జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన

కర్నూలు, సెప్టెంబర్ 23, మనం న్యూస్ : ఈనెల 25 న సోమవారం కర్నూలు కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ''స్పందన'' కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సజన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడా స్పందన కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఎరువుల నిల్వల తనిఖీ



వెల్దుర్తి, సెప్టెంబర్ 23, మనం న్యూస్ : మండలకేంద్రమైనవెల్దుర్తి పట్టణములోని ఎరువులదుకాణలను శనివారం మోహన్ విజయకుమార్, ఏడీఏ,మండల వ్యవసాయ అధికారి అక్బర్ బాషా ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.దుకాణములలోని ఎరువుల నిల్వలు, స్థాకు రిజిస్టర్లు, స్టాకు బోర్డులను, లైసెన్స్‌లను, అనుమతి పత్రాలను, గోదాములలోని స్టాకు నిల్వలను పరిశీలించారు.అనుమతి ఉన్న ఎరువులను మాత్రమే విక్రయించాలని ఆదేశించారు.రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని సూచించారు.ఎరువులను ఆధార్ అనుసంధానంతో ఈ పాస్ ద్వారా మాత్రమే రైతులకు విక్రయించాలని తెలిపారు.

## వివి ప్యాడ్స్‌ను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్



కర్నూలు, సెప్టెంబర్ 23, మనం న్యూస్ : వి.వి ప్యాడ్స్ ను స్థానిక కలెక్టరేట్ ప్రాంగణములోని ఈవీఎం గోడౌన్స్‌లో పకడ్బందీగా భద్రపరచాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సజన సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం స్థానిక కలెక్టరేట్‌లోని ఈ.వి.యమ్ గోడౌన్స్‌ను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన, పరిశీలించారుఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ డాక్టర్ జి.సృజన మాట్లాడుతూ వి.వి ప్యాడ్స్ పరిశీలించడం జరిగిందని, ఈవీఎంలు కూడ ఈనెల 30 వ తేది నాటికి జిల్లాకు చేరుతాయని అన్నారు. అక్టోబర్ 20వ తేది నుండి ఈవీఎం ఫస్ట్ లెవెల్ చెకప్ చేయడం ప్రారంభిస్తారని కలెక్టర్ తెలియజేశారు. ఈవిఎం గోడౌన్‌ను శుభ్రం చేయించి, వైట్ వాష్ వేయించి తగిన లైటింగ్ ను కూడా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళిని ఆదేశించారు వచ్చిన ఓటింగ్ యంత్రాలను పకడ్బందీగా భద్రపరచాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్, టిడిపి, నేషనల్ కాంగ్రెస్, సిపిఐ, బిజెపి, బిఎస్పి, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఈవీఎంల (ఫస్ట్ లెవెల్ చెకప్) నోడల్ అధికారి మరియు జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళి, తదితరులు పాల్గొన్నారు.

# మురికి కాలువలో వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ

- అధికారుల నిర్లక్ష్యమా
- లబ్ధిదారుల అవివేకమా





నందికొట్కూర్, సెప్టెంబర్ 23, (మనం న్యూస్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలుచేసిన వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం సత్ఫలితాలనిస్తోంది. ప్రభుత్వ ఆశయం నెరవేరుతోంది. పేదరికంతో గర్భిణులు సరైన పౌష్టికాహారం తీసుకోకపోవడంతో రక్తహీనతకు గురవుతున్నారు. వారికి పుట్టిన బిడ్డలు ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు. దీనిని గుర్తించిన ప్రభుత్వం తల్లీబిడ్డల ఆరోగ్యం కోసం అదనపు పౌష్టికాహారం అందించాలని నిర్ణయించింది. రెండేళ్ల కిందట వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకాన్ని అమలులోకి తెచ్చింది. గర్భిణులకు గతంలో ఇచ్చే పప్పు, పాలు, గుడ్లకు అదనంగా మరో ఆరు రకాల పోషక పదార్థాలను అందించడంతో వారిలో రక్తహీనత తగ్గుతోంది. ఆరోగ్యవంతమైన శిశువులకు జన్మనిస్తున్నారు.గర్భిణులకు 'సంపూర్ణ పోషణ' గర్భిణులు, బాలింతలకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేస్తోంది. కిలో రాగిపిండి, కిలో అటుకులు, 250 గ్రాముల వేరుశనగ చక్కి, కిలో జొన్నపిండి, 250 గ్రాముల బెల్లం, 250 గ్రాముల ఎండు ఖర్జూరం, 3 కిలోల ఫోర్టిఫైడ్ రైస్, అరకిలో నూనె, అరకిలో పప్పు, 5 లీటర్ల పాలు, 25 కోడిగుడ్లతో కూడిన కిట్టలను అందజేస్తోంది. వీటన్నింటినీ డైరేషన్‌గా లబ్ధిదారులకు ప్రతీనెలా సరఫరా చేస్తోంది.పిల్లల ఆరోగ్యం కోసం. ఏడు నెలల నుంచి మూడేళ్ల వయస్సుగల పిల్లలకు నెలకు రెండున్నర కిలోల బాలమతం, రెండున్నర లీటర్ల పాలు, 25 కోడిగుడ్లను ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం సమకూర్చుతోంది. మూడేళ్ల నుంచి ఆరేళ్ల పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహరాన్ని వంటచేసి పిల్లలకు వడ్డిస్తోంది. మెనూ ఇది.చిన్న పిల్లలకు సోమవారం, గురువారాల్లో పౌష్టికాహారం, కూరగాయల కూర, సాంబారు, కోడిగుడ్డు కూర, వంద లీటర్ల పాలు, మంగళవారం, శుక్రవారా ల్లో పౌష్టికాహారం, పప్పు, తోటకూర, కోడిగుడ్డు, 100 ఎంఎల్ పాలు, బుధ, శనివారాల్లో పౌష్టికాహారం, వెజిటబుల్ రైస్, పులిరా, గోంగూర కూర, కోడిగుడ్డు, 100 ఎంఎల్ పాలుతో కూడిన మెనూను అమలు చేస్తున్నారు. మా బాబు బరువు పెరిగాడు,మా బాబు చాలా తక్కువ బరువు ఉండేవాడు. మొదటి సంవత్సరం మా అబ్బాయి బరువు 8 కేజీలు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇస్తున్న పౌష్టికాహారం, బాలామతం, పాలు తదితర బలవర్ధక పదార్థాలతో పౌష్టికాహారంతో ఆరోగ్యం గర్భిణిగా మూడో నెలనుంచి మాకు సమీ పంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ పథకం కింద పౌష్టికాహారం తీసుకుంటున్నాను. ప్రభుత్వం నాణ్యమైన ఆహారాన్ని పంపిణీ చేస్తోంది. ప్రతీ నెల అంగన్‌వాడీ కేంద్రాల్లో పంపిణీ చేసే వివిధ రకాల పోషకాహార వస్తువులను క్రమంతప్పకుండా తీసుకుంటున్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద బాలింతలకు. గర్భిణీలకు పౌష్టిక ఆహారం అందించడానికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుంది. ప్రతినెల గర్భిణీలకు. బాలింతలకు అంగన్వాడి కేంద్రాల ద్వారా అంగన్వాడి ఆయలు వీధి వీధి ఇంటి ఇంటి తలుపు తట్టి పౌష్టికాహారం అందించడానికి పిలుపునివ్వడం జరుగుతుంది. ప్రియమైనప్పటికీ కూడా ఈరోజు రాజుల సొమ్ము రాళ్లపాలు. ప్రభుత్వ సొమ్ము. మురికి కాల్వ పాలు అన్నచందంగా పరిస్థితి ఏర్పడిందని గ్రామ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైందో ఏమో కానీ నంద్యాల జిల్లా నందికొట్కూరు తాలూకా బ్రాహ్మణ కొట్టుకూరు గ్రామంలో గౌరు వెంకటరెడ్డి ఇంటి సమయం లో ఉన్నటువంటి మురికి కాలువలో దాదాపుగా 50 నుండి 60 పాల ప్యాకెట్లు దర్శనమివ్వడం ప్రజలకు కొసమెరుపుగా కనిపిస్తుంది. మురికి కాలువలో వైయస్సార్ సంపూర్ణ పోషణ. వైయస్సార్ సంపూర్ణ పోషణ అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు ఏడు నెలల నుండి, ఐదు సంవత్సరాల, వారికి గర్భవతులకు బాలింతలకు పోషకపదార్థాలు అందిస్తారు. కానీ అర్హులకు సరిగా చేరడం లేనట్లు ఉంది. ఎందుకనగా పంపిణీ చేయవలసిన పాల ప్యాకెట్లను మురికి కాలువలో వేయడం చాలా విచారకరం. ఇన్ని పాల ప్యాకెట్లు కాల్వపాలు చేయడం సరైన పద్ధతి కాదని గ్రామంలో ఉన్నటువంటి నిరుపేద బాలింతలు గర్భిణీలు ఆహ్వానం వ్యక్తం చేస్తున్నారు. పాల ప్యాకెట్లు లబ్ధిదారులు మాత్రం మురికి కాలువలో పారేసే పరిస్థితి లేదు కానీ ప్రభుత్వం అధికారులు గమనించి ఇలాంటి తప్పిదం ఎప్పుడు జరగకుండా చూడటం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా ఈ యొక్క పథకము లబ్ధిదారులకు చేరవేయవలసిందిగా బ్రాహ్మణ కొట్కూరు ప్రజలు కోరుకుంటున్నారు. ఈ పథకం కొరకు ప్రభుత్వము కోట్లు వెచించి ఆఖరుకు వీటిని మురికి కాలువలో పాలు చేయడం ఎంతవరకు సబబు. పలువురు ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారి వివరణ కోసం ప్రయత్నించగా సరైన సమాధానం చెప్పకుండా బస్సులో ప్రయాణిస్తున్నాను అని చేతులెత్తేశారు.

## కుంబళనూరులో 2వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం



కౌతాళం, సెప్టెంబర్ 23, (మనం న్యూస్ ) : కౌతాళం మండల పరిధిలోని కుంబళనూరు గ్రామ సచివాలయం పరిధిలోని కుంబళనూరు మరియు కుంబళనూరు క్యాంప్-2 గ్రామాలలో మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై. ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో 2వ రోజు గడప గడపకు మనం ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది, అనంతరం వారు ప్రతి గడపకు వెళ్లి లబ్ధిదారులతో ప్రభుత్వం తరపున అందుతున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ అర్హత ఉండి కూడా ఇంకా పథకాలు అందకపోతే అలాంటి వారికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా తక్షణమే అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ, గ్రామంలో తమ దష్టికి వచ్చిన సమస్యలకు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా 20 లక్షల రూపాయల నిధులతో అభివద్ధి పనులు చేపడతామని ప్రదీప్ రెడ్డి తెలిపారు, కార్యక్రమంలో గ్రామ సర్పంచులుసుందరమ్మ మరియు కె.వీరేష్, ఎంపీటీసీ ముత్తన్న, ఆయా గ్రామ నాయకులు అనిల్, బుచ్చయ్య, చక్రవర్తి, రామస్వామి, మండల నాయకులు, ప్రహల్లాద ఆచారి, ఉరుకుంద ఈరన్నస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ నాగరాజుగౌడ, ఎంపీపీ అమరేశ, కో ఆప్షన్ మెంబర్ మాబు సాబు, రామన్నగౌడ, ఏకాంరెడ్డి, ఎంపిడివో సుబ్బరాజు, పిఆర్ ఏఈ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి శేషాద్రి,పంచాయతీ కార్యదర్శి యోగీశ్వర రెడ్డి, వివిధ గ్రామాల వైఎస్ఆర్సిపి నాయకులు చన్నబసప్ప, మరేగౌడ, సోమశేఖర, బసప్పగౌడ, పాండు, మరెప్ప, శివరాం, వివిధ గ్రామాల నాయకులు ఎంపీటీసీలు, సర్పంచులు, పాల్ దినకర్, మహేష్, లింగన్నగౌడ, ముకన్న, గ్రామ సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కన్వీనర్లు, వైఎస్ఆర్సిపి అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటాం



గోనెగండ్ల, సెప్టెంబర్ 23, (మనం న్యూస్) : మండల కేంద్రమైన గోనెగండ్లలోని ఎస్సి కాలనీకి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త గుడిసె నాగరాజు (38)శుక్రవారం రోజున ఆరోగ్యంబాగోలేకమృతి చెందడం జరిగింది.ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు డాబివి జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు విషయం తెలుసుకున్న గోనెగండ్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు వారి కుటుంబనికి ఆర్థిక సహాయం అందజేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారు మాట్లాడుతూ మతుని కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ తరపున అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో గోనెగండ్ల మండల నాయకులు కన్వీనర్ నజీర్ సాబ్,తిరుపతయ్య నాయుడు, పూజారి చంద్రశేఖర్, రమేష్ నాయుడు, పోలకల్ వెంకటేశ్వర్లు, వినోద్, మదీన, మారేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదలందరికీ ఇళ్లపై సమీక్ష నిర్వహించిన ఎంపీడీవో సుబ్బురాజు



కౌతాళం, సెప్టెంబర్ 23, (మనం న్యూస్ ) : జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు,శనివారం రోజున కౌతాళం ఎంపిడివో కార్యాలయం నందు నవరత్నాలు - పేద లందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా ఇంజనీరింగ్ అసిస్టెంట్స్‌లతో హౌసింగ్ కార్యక్రమాలపై సమేక్షా సమావేశం నిర్వహించిన ఎంపిడివో సుబ్బ రాజు, డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ (హౌసింగ్) లాల్ కష్ణయ్య,మండల ఇంజనీరింగ్ అధికారి శ్రీనివాస రెడ్డి,హాజరైన ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ నూర్ బాషా,సూర్య ప్రకాష్ రెడ్డి,నళిని,వెంకట జ్యోతిర్మయి, డాట ఎంట్రీ ఆపరేటర్ కళ్యాణ్, శ్రీ వరసిద్ధి వినాయక కన్స్ట్రక్షన్ ప్రతి నిధులు పెంచల్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగినది.

## సచివాలయంలో ఆధార్ సీడింగ్ కార్యక్రమం



డోన్ ,సెప్టెంబర్ 23, ( మనం న్యూస్): డోన్ పట్టణ కమిషనర్ ఆదేశాల మేరకు 10వ సచివాలయంలో ఆధార్ సీడింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఆధార్ కార్డులో ఏవైనా తప్పులుంటే లేక కొత్తగా శిశు ఆధార్, అడ్రస్, పేర్ల మార్పిడి, ఫోటో మార్పిడి, జిల్లా మార్పిడి, లాంటి సేవలు వినియోగించుకోవాలని కోరారు. 10వ సచివాలయం పరిధిలోని 16 మరియు 17 వార్డ్ ప్రజలకు వాలంటీర్లు ఆధార్ సేవలు వినియోగించు కోవాలసిందిగా గడప గడపకు వెళ్లి ప్రజలకు తెలపడం జరిగింది. వార్డ్ ప్రజలు ఆధార్ కార్డులో ఉన్న చిన్న చిన్న తప్పులు సరి చేయించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డ్ ఎడ్యుకేషన్ అస్సిసెంట్ భాస్కర్, సచివాలయ సిబ్బందులు సచివాలయ అడ్మిన్ విన్నీల, వార్డ్ డేటా ప్రాసెసింగ్ రంజిత్, మహిళ పోలీస్ యశోద, నాగార్జున పాల్గొన్నారు.

## మోడీ మతోన్మాద విధానాలను వ్యతిరేకించండి

- సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి




బేతంచేర్ల, సెప్టెంబర్ 23, మనం న్యూస్ : నరేంద్ర మోడీ ప్రభుత్వం మతోన్మాద కార్పొరేటీ వ్యతిరేకించాలని సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి టి. రమేష్ కుమార్ ఏ .నాగరాజు అన్నారు బేతంచర్ల పట్టణంలోని కొలుములపల్లి రోడ్డులో గల చౌడేశ్వరి దేవి ఆలయము ఆవరణమునందు సిపిఎం పార్టీ కార్యకర్తలకు రెండు రోజుల శిక్షణా తరగతులు సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి వైబి వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి ఆర్ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది మొదటిరోజు దేశ రాష్ట్ర ప్రస్తుత రాజకీయ పరిస్థితులు-ఆర్థిక వ్యవస్థలపై టి. రమేష్ కుమార్ బోధించడం జరిగింది ఈ శిక్షణా తరగతుల్లో రమేష్ కుమార్ నాగరాజు బోధిస్తూ మోడీ ప్రభుత్వం వచ్చి 9 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా చేసిన వాగ్దానాలు అమలు చేయకపోగా ప్రజల పైన ధరల భారాన్ని పెట్రోలు డీజీలు వంట గ్యాస్ వంట నూనెలు అన్ని రకాల నిత్యావసర వస్తువులు కరెంటు చార్జీలు పెంచి ప్రజలపై భారం మోపాడు ప్రకతి వనరులు ప్రభుత్వ రంగ సంస్థలు ఆదానీ అంబానీ లాంటి కార్పొరేట్ సంస్థలకు కార్పోకగా అప్పజెప్పి దేశాన్ని వారికి తాకట్టు పెట్టాడు ప్రతీ సంవత్సరం బడ్జెట్లో రెండు లక్షల కోట్ల రూపాయలు రుణాలను కార్పొరేట్లకు రద్దు చేస్తూ వారి చెల్లించాల్సిన పన్నులను కూడా తగ్గించి వారికి ఊడిగం చేస్తున్నాడు మరోవైపు రైతుల ఎరువుల పైన సబ్సిడీలు తగ్గించి ఆహార సబ్సిడీ తగ్గించి ఫుడ్ కార్పొరేషన్ ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా రైతులకు గిట్టుబాటు ధర కల్పించకుండా రైతులు ఆత్మహత్యలకు కారణం అవుతున్నాడు దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రతరమవుతున్నది ఇప్పటికే 9 శాతం పైగా నిరుద్యోగులు ఉద్యోగాలు లేక వలసలు పోతున్నారు ఉపాధి నిధులు కూడా తగ్గించి ఉపాధి కూలీల పొట్టను కొట్టాడు చిన్న ఫ్యాక్టరీలు వేలాదిగా మూతపడుతున్నాయి మరో వైపు మైనార్టీల పైన దళితులపైన క్రిస్టియన్ల పైన దాడులు పెరిగాయి ప్రతిపక్ష పార్టీల పైన రాజ్యాంగ సంస్థల చేత దాడులు చేస్తున్నారు మణిపూర్ మరణ మేం ఇంకా మండుతూనే ఉన్నది ఈ ప్రభుత్వ విధానాలను రాష్ట్ర ప్రభుత్వం కూడ సమర్థిస్తూ కేంద్రానికి బాసటగా నిలుస్తున్నది మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రజల పైన వేల కోట్ల రూపాయల విద్యుత్తు భారాలు మోపుతున్నది ఇంటి పనులు నీటి పనులు చెత్త పనులు పేరుతో ప్రజల పైన భారం మోప్పుతున్నది రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచి వేసింది ప్రజా ఉద్యమాల పైన నిర్బంధం కొనసాగిస్తున్నటువంటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరును కార్మికులు నిరుద్యోగులు ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యపరిచి పోరాటాలకు సిద్ధం చేయాల్సిన బాధ్యత మన అందరి పైన ఉంది అని వారన్నారు కనుక దేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడడంలో ప్రజలందరూ చైతన్యం కావాలని పిలుపునిచ్చారు ఈ శిక్షణ తరగతుల్లో సీనియర్ నాయకులు వై. ఎల్లయ్య పార్టీ కార్యకర్తలు ఆర్ వెంకట్ లక్ష్మి పుష్పావతి సుజాత లోకేష్ బనగానపల్లె సుబ్బయ్య మద్దిలేటి స్వామి రాజబాబు నరసింహ నాగరాజు వెంకటరమణ ఎస్ కే భాష శేషు అర్జున్ డ్రైవర్ రాజు మధు రహంతుల్లా రంగాపురం నాగేంద్రమ్మ, రామాంజనమ్మ సమోసా వల్లి బాకర్ష తదితరులు పాల్గొన్నారు.

## కోడుమూరు ఎమ్మెల్యే డా. సుధాకర్‌కు కృతజ్ఞతలు

- ఆంధ్రప్రదేశ్ బంజారా ధర్మసేన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు.రాజా రామ్ రత్నావత్



కర్నూలు, సెప్టెంబర్ 23, (మనం న్యూస్) : స్థానిక బిర్లా కాంపౌండ్ కర్నూలు బంజారా ధర్మసేన కార్యాలయం నందు 2021 సంవత్సరంలో కర్నూలు రూరల్ రుద్రవరం గ్రామంలో నందనపల్లి తాండకు సంబంధించిన గిరిజన రైతులు దాదాపుగా 113 ఎకరముల పొలమును నవరత్నాల భాగంగా ప్రజాప్రయోజనాల కోసమై ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం వారు ఎకరమునకు 18 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించింది.నందనపల్లి తండా గిరిజన రైతులు ఆనందంగా తమ పొలంను ప్రజాప్రయోజనాల కొరకై ఇవ్వడం. అదేవిధంగా ప్రభుత్వం వారు ఎకరముకు 18 లక్షల రూపాయలు చెల్లించిన దానికై అప్పట్లో సంతోషం వ్యక్తం చేశారు .దాదాపుగాజి 90% రైతులకు నష్టపరిహారం అందింది కానీ ఇంకా కొంతమంది రైతులతో సంతకాలు చేయించుకొని నష్టపరిహారం అందించలేదు ఇప్పటికీ రెండు సంవత్సరాలు అయింది.రెండు సంవత్సరములు కావస్తున్న పొలమును ప్లాట్ల రూపంలో మార్చి లబ్ధిదారులకు పట్టాలు రూపంలో మంజూరు చేశారు కానీ రైతులకు ఇంకా ప్రభుత్వం నుంచి నష్టపరిహారం ఇవ్వలేదు కలెక్టర్ కార్యాలయము ఆర్డిఓ కార్యాలయము ఎమ్మార్వో కార్యాలయము తిరిగి గిరిజన రైతులు అలిసిపోయారు కానీ వారు చెప్పే సమాధానం ఒక్కటే ప్రభుత్వం నుంచి బడ్జెట్ లేదు ప్రభుత్వం బడ్జెట్‌టు కేటాయిం చకుంటే మేము ఎలా ఇవ్వాలి అనే సమాధానం తప్ప మరి వేరే సమా ధానం లేదు ఈ సమాధానం చెప్పి చేతులు దులుపుకుంటూ వచ్చారు. మా బాధను మా నియోజకవర్గం ఎమ్మెల్యే జరదొడ్డి సుధాకర్‌కి విన్న వించుకున్నాము ఈ సమస్యపై స్పందించి మీకు ఎలా గైనా నష్టపరిహారం అందించే విధంగా నేను చూస్తానని మాట ఇచ్చారు. తక్షణమే ఈమ ధ్య అసెంబ్లీ సమావేశంలో ఈ విషయం పై. అసెంబ్లీ సమావేశంలో మాగిరి జన రైతులకు ఇంకా నష్టపరిహారం అం దలేదని ప్రస్తావించడం మాకు చాలా సంతోషం ఇచ్చింది. వారికి మా గి రిజన రైతుల తరపున బంజారా ధర్మసేన తరపున రుణపడి ఉంటాము. ప్రభుత్వం ఈ విషయం పరిగణలోకి తీసుకొని మా అమాయక గిరిజనులకు అందవలసిన నష్టపరిహారం త్వరగా అందించాలని కోరుకుంటున్నాము. కోడుమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే సుధాకర్‌కి మా నందనపల్లె శుభాలు తాండ గిరిజన రైతుల తరపున ధన్యవాదాలు తెలుపుతూ కతజ్ఞతలు.

## స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియను పూర్తి చేయండి

- పెండింగ్లో ఉన్న భూ హక్కు పత్రాలు వెంటనే పంపిణీ చేయండి
- రెవెన్యూ అంశాలలో నిర్దేశించిన లక్ష్యాన్ని చేధించండి



నంద్యాల, సెప్టెంబర్ 23, (మనం న్యూస్): సర్వే పూర్తయిన గ్రామాలలో పెండింగ్‌లో ఉన్న స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియను సోమవారం సాయంత్రంలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డిలు మండల తాసిల్దార్లను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో భూసేకరణ, పిఓఎల్ఆర్ రీ సర్వే, స్టోన్ ప్లాంటేషన్, భూ హక్కు పత్రాల పంపిణీ తదితర రెవిన్యూ అంశాలపై తాసిల్దార్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారు సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వే కార్యక్రమంలో భాగంగా సర్వే పూర్తయిన గ్రామాలలో పెండింగ్ ఉన్న స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియను సోమవారం సాయంత్రంలోగా పూర్తి చేయాలని మండల తాసిల్దార్లను ఆదేశించారు. భూ హక్కు పత్రాల పంపిణీకి సంబంధించి సీసీఎల్ఏ ప్రత్యేక దష్టి సారించిందని. ఈ నేపథ్యంలో పెండింగులో ఉన్న 50 గ్రామాల్లో సోమవారం లోగా భూహక్కు పత్రాలు పంపిణీ చేయాలన్నారు.జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 167కె జాతీయ రహదారికి సంబంధించి పెండింగ్లో ఉన్న 10 గ్రామాల అవార్డ్స్ ను పాస్ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత మండల తాసిల్దార్ లను ఆదేశించారు. వెలుగోడులో 2 గ్రామాలు, నంద్యాల 4, బండి ఆత్మకూరు 2, ఆత్మకూరు 2 గ్రామాలలో పెండింగ్లో ఉన్నాయని అవార్డ్స్ ప్రక్రియను పూర్తి చేసి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. అన్ని మండలాల్లో పెండింగ్ లో ఉన్న మ్యుటేషన్ దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకుండా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన రెవిన్యూ అంశాలను కాల పరిమితి లోపు పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో, అంకితభావంతో పనిచేయాలని అన్ని మండలాల తాసిల్దారులను ఆదేశించారు.ఈ సమావేశంలో లో డిఆర్ఓ పుల్లయ్య, సంబంధిత డివిజన్, మండలాల ఆర్డీవోలు, తాసీల్దార్లు, సెక్షన్ సూపరింటెండెంట్‌లు, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

## 11వ రోజు కొనసాగుతున్న టిడిపి నిరాహార దీక్షలు

నందికొట్కూరు టౌన్, సెప్టెంబర్ 23; (మనం న్యూస్): నందికొట్కూరు పట్టణంలోని నంద్యాల పార్లమెంట్ అధ్యక్షుడు మాండ్ర శివానందరెడ్డి, మరియు నందికొట్కూరు ఇన్చార్జి గౌరు వెంకట్ రెడ్డి ఆదేశాల మేరకు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పై కక్షతోనే రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇన్చార్జ్ జయ సూర్య, భాస్కర్ రెడ్డి, మతుజావలి, లాయర్ జాకీర్ హుస్సేన్, జమీల్, రసూల్ ఖాన్, గని, నిమ్మకాయల రాజు, మద్దిలేటి, మౌలానా అబ్దుల్ సలాం, ప్రవీణ్‌రగడ, తదిత టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## నియంతపై పోరాటం కోసం మేము సైతం



నందికొట్కూర్, సెప్టెంబర్ 24, (మనం న్యూస్) : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు నిరసనగా నియంతపై పోరాటం కోసం మేము సైతం చేస్తున్న నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి, నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి, మరియు టిడిపి నందికొట్కూరు ఇంచార్జ్ గౌరు వెంకటరెడ్డి, ఆధ్వర్యంలో నందికొట్కూరు టౌన్ టిడిపి నాయకులు, 11వ రోజు సామూహిక



నిరాహార దీక్షకు మద్దతు సంఘీభావం తెలియజేయన్న టిడిపి నందికొట్కూరు అసెంబ్లీ ఇంచార్జ్, గిత్త జయసూర్య నందికొట్కూరు, ముస్లిం మైనారిటీ నాయకులు, జమిల్ భాష, రసూల్ భాష ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అక్రమ అరెస్ట్ కు నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సైకో పాలన ఇక మాకు వద్దు అని టౌన్ భాస్కర్ రెడ్డి, లక్ష్మి కాంత్ రెడ్డి, వడ్డే శ్రీను, షేక్ అబ్దుల్ సలాం, షేక్ ఇలియాజ్, షేక్ నూర్ అల్లూరు పాల బాబులు సోషల్ మీడియా ఇన్చార్జ్ ప్రవీణ్ కుమార్ నందికొట్కూరు టౌన్ ఐటీడీపీ అధ్యక్షులు మూర్తి జావలి, జమీల్ భాష, లాయర్ జాకీర్,గాజుల మన్సూర్ రసూల్ ఖాన్ టౌన్ భాస్కర్ రెడ్డి, లక్ష్మి కాంత్ రెడ్డి, వడ్డే శ్రీను, షేక్ అబ్దుల్ సలాం, షేక్ ఇలియాజ్, షేక్ నూర్ అల్లూరు పాల బాబులు ఆఫ్రిది, నూర్ తాఫిక్ జావీద్ రఫీ ఇర్ఫాన్ సోషల్ మీడియా ఇన్చార్జ్ ప్రవీణ్ కుమార్ మద్దతు తెలియజేయడమైనది.

## విద్యుత్ నిలిపివేత

- విద్యుత్ ఏడి మధుసూదన్ రెడ్డి

బేతంచేర్ల సెప్టెంబర్ 23, మనం న్యూస్ : మండలం పరిధిలో ఆర్ఎస్ రంగాపురం గ్రామంలోని విద్యుత్ సబ్ స్టేషన్ సంబంధించిన గ్రామాలకు విద్యుత్ సేవలు నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ ఏడి మధుసూదన్ రెడ్డి రూరల్ ఏఈ శ్రీనివాసులు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో భాగంగా ఆదివారం మధ్యాహ్నం 1గ,,నుండి 6 గ,,30 నిమిషాల వరకు విద్యుత్ నిలిపివేయడం జరుగుతుందని వారన్నారు కాబట్టి విద్యుత్ వినియోగదారులు, ఫ్యాక్టరీ ఓనర్లు ప్రతి ఒక్కరు సహకరించాలని వారు తెలిపారు.

# నా కాళ్లు చెప్పేంత వరకూ ఆడుతూనే ఉంటా..

## రిటైర్‌మెంట్ వార్తలపై రొనాల్డో



ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రొనాల్డో సౌదీ అరేబియా క్లబ్ తరఫున ఇరగదీస్తున్నాడు. అల్ నస్రీ జట్టుకు విజయాలు అందిస్తున్నాడు. అల్ అహ్లీ జట్టుతో మ్యాచ్ అనంతరం కొందరు అతడి పనైపోయిందంటూ కామెంట్లు చేశారు. ఆ వార్తలపై స్పందించిన రొనాల్డో తన పని అయిపోలేదని, తన కాళ్లు అలసిపోయేంత వరకూ ఫుట్బాల్ను వీడనని ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'చాలామంది రొనాల్డో పని అయిపోయింది అంటున్నారు. కానీ, అది నిజం కాదు. నా కాళ్లు అలసిపోయామని చెప్పేంత వరకూ నేను ఫుట్బాల్ ఆడుతూనే ఉంటా. ఎందుకంటే.. నేను ఇప్పటికీ ఆటను ప్రేమిస్తూనే ఉన్నా. అంతేకాదు గోల్స్ కొడుతున్నా. ఏళ్లుగా ఆడుతున్నా గెలవాలనే కసి కొంచెం కూడా తగ్గలేదు' అని 38 ఏళ్ల రొనాల్డో వెల్లడించాడు. నిరుడు ఖతర్లో జరిగిన ఫిఫా వరల్ కప్ అనంతరం ఈ మిడ్ఫీల్డర్ అల్ నస్రీ క్లబ్కు మారాడు. రెండేన్నర ఏళ్ల కాలానికి రూ 4 వేల కోట్ల ఒప్పందం చేసుకున్నాడు. అతడి రాకతో ఈ సౌదీ క్లబ్ విజయాల బాట పట్టింది. నస్రీ క్లబ్కు రొనాల్డో అరబ్ క్లబ్ చాంపియన్స్ కప్ ట్రోఫీ అందించాడు.

### 60 కోట్ల మంది ఫాలోవర్స్

ఫుట్బాల్ లెజెండ్స్లో ఒకడైన రొనాల్డో తన అద్భుత ఆటతో ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్నాడు. ఈమధ్యే అతను ఇన్స్టాగ్రామ్లో ఏకంగా 600 మిలియన్ల ఫాలోవర్ల మార్క్ చేరుకు న్నాడు. అంటే.. అతడిని 60 కోట్ల మంది ఫాలో అవుతున్నారు. దాంతో, అత్యధిక మంది ఫాలోవర్స్ ఉన్న వ్యక్తిగా రికార్డు సృష్టించాడు.





# అట్టహాసంగా ఆసియా క్రీడలు ప్రారంభం..

## ప్రధాని మోదీ స్పెషల్ ట్వీట్!

ఆసియా క్రీడా సంబరం ప్రారంభమైంది. చైనాలోని హాంగ్జౌ వేదికగా అట్ట హాసంగా ప్రారంభోత్సవ వేడుకలు జరిగాయి. ఇప్పటికే కొన్ని గేమ్స్ ప్రారం భమైన సంగతి తెలిసిందే. అయితే, ఇప్పుడు అధికారికంగా క్రీడా సందడి మొద లైంది. చైనా ప్రధాని జింగ్‌పింగ్‌తోపాటు పలు దేశాల అధినేతలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. భారత బాక్సర్ లవ్లీనా, హర్మన్ప్రీత్ సింగ్ (హాకీ కెప్టెన్) జాతీయ పతాకధారులుగా వ్యవహరించారు. నిఫ్ట్ (జాతీయ ఫ్యాషన్ టెక్నాలజీ) రూపొందించిన వస్త్రాలను అథ్లెట్లు ధరించారు.

### భారత ప్రధాని ట్వీట్...

ఆసియా క్రీడల ప్రారంభం సందర్భంగా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ట్విటర్ వేదికగా (ప్రస్తుతం ఎక్స్) అథ్లెట్లకు శుభాకాంక్షలు చెప్పారు. పతకాలను గెలుచుకుని రావాలని ఆకాంక్షించారు. ''ఆసియా క్రీడా సంబరం ప్రారం భమైంది. భారత క్రీడాకారులకు ఆల్ ది బెస్ట్. భారీ అథ్లెట్ల బృందం క్రీడల పట్ల అభిరుచి, సంకల్ప బలంతో మరిన్ని పతకాలను సాధించాలి. అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చి నిజమైన క్రీడాస్ఫూర్తిని ప్రపంచానికి చాటిచెప్పాలి'' అని మోదీ ట్వీట్ చేశారు. 2022లో ఈ ఆసియా క్రీడలు జరగాల్సింది. చైనాలో కరోనా కేసులు కారణంగా ఓ ఏడాది వాయిదా వేశారు. అయినా వీటిని 2022 ఆసియా క్రీడలుగానే వ్యవహ రిస్తున్నారు. ఈసారి ఆసియా క్రీడల్లో భారత్ నుంచి 39 విభాగాల్లో దాదాపు 655 మంది అథ్లెట్లు పతకాల కోసం బరిలోకి దిగారు. మహిళల క్రికెట్లో ఆదివారం బంగ్లాదేశ్తో భారత్ సెమీస్లో తలపడనుంది. ఇక్కడ గెలిస్తే పతకం ఖాయ మవుతుంది. అక్టోబర్ 3న భారత పురుషుల క్రికెట్ జట్టు తలపడనుంది. 2018లో 70 (16 స్వర్ణాలు, 23 రజతాలు, 31 కాంస్యాలు) పతకాలు గెలిచిన భారత్.. ఈ సారి వంద పతకాలు సొంతం చేసుకోవాలనే లక్ష్యంతో ఉంది.




# రెండో వన్డేలో భారీ తేడాతో గెలిచిన న్యూజిలాండ్

బంగ్లాదేశ్తో జరుగుతున్న రెండో వన్డేలో న్యూజిలాండ్ స్పిన్నర్ ఇష్ సోఢీ 6 వికెట్లతో చెలరేగాడు. దాంతో, కివీస్ 86 పరుగుల తేడాతో విజయం సాధించింది. బంగ్లా గడ్డపై 15 ఏళ్ల తర్వాత తొలి వన్డే విజయం ఖాతాలో వేసుకుంది. ఈ మ్యాచ్లో బ్లాక్ కాప్స్ స్పిన్నర్ సోఢీ ఆల్రౌండ్ ప్రదర్శన చేశాడు. బ్యాటుతో 35 రన్స్ చేసిన సోఢీ బంతితో బంగ్లా పని పట్టాడు. కెప్టెన్ ఫెర్గూసన్ 42వ ఓవర్లో ఖలీద్ అహ్మద్ను బౌల్ చేయడంతో బంగ్లా ఇన్నింగ్స్ ముగిసింది. దాంతో, కివీస్ మూడు వన్డేల సిరీస్లో 1-0తో ఆధిక్యంలోకి వెళ్లింది. మొదట బ్యాటింగ్ చేసిన కివీస్ 254 పరుగులకే ఆలౌటయ్యింది. పర్యాటక జట్టులో టామ్ బండిల్(68), హెన్రీ నికోలస్(49) మాత్రమే రాణించారు. ఆతిథ్య జట్టు బౌలర్ల ధాటికి న్యూజిలాండ్ మరో నాలుగు బంతు లు ఉండగానే కివీస్ కుప్పకూలింది. బంగ్లా బౌలర్లలో ఖలీద్ అహ్మద్, మహెదీ హసన్ మూడేసి వికెట్లు పడగొట్టారు. లక్ష్య ఛేదనలో బంగ్లా ఓపెనర్ తమీమ్ ఇక్బాల్(44), మహ్మదుల్లా(49) మాత్రమే రాణించారు. సోఢీ దెబ్బకు మిడి లార్డర్ బ్యాటర్లంతా పెవిలియన్ చేరారు.

### మన్కడింగ్ తప్పించుకొని

ఈ మ్యాచ్లో ఇష్ సోఢీ() మన్కడింగ్ తప్పించుకున్నాడు. కివీస్ ఇన్నింగ్స్ 46వ ఓవర్లో బంగ్లా బౌలర్ హసన్ మహ్మద్() నాన్ స్ట్రయిక్లో ఉన్న సోఢీని మన్కడింగ్ చేశాడు. రివ్యూ చూశాక థర్డ్ అంపైర్ అతడిని రనౌట్గా ప్రకటిం చాడు. దాంతో, కొంత అసహనానికి గురైన సోఢీ వెటకారంగా హసన్ను అభి నందించి పెవిలియన్ బాట పట్టాడు.

అయితే.. కెప్టెన్ లిట్టన్ దాస్, హసన్ కలిసి మన్కడింగ్ వెనక్కి తీసుకుంటున్నామని, సోఢీని నాటౌట్గా పరిగణించాలని అంపైర్తో చెప్పారు. దాంతో, అంపైర్ వెంటనే సోఢీని వెనక్కి పిలిచాడు. ఊహించని పరిణామం తో మొదట్లో షాక్ తిన్న సోఢీ క్రీజులోకి వచ్చాక హసన్ను ప్రేమగా హత్తుకున్నాడు. ప్రస్తుతం ఈ వీడియో సోష్ మీడియాలో వైరల్ అవుతోంది.



మనం సినిమా
manamcinema



# ప్రభాస్, నయనతార మరోసారి.!

ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా పలు భారీ చిత్రాలు చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. మరి ఈ చిత్రాలు రిలీజ్ కోసం అభిమానులు ఎదురు చూస్తుండగా ప్రభాస్ టేకప్ చేస్తున్న లైనప్ అయితే మంచి ఎగ్జైటింగ్‌గా మారుతూ వస్తుంది. ఇదిలా ఉండగా మరోపక్క తమిళ స్టార్ హీరోయిన్ నయనతార లేటెస్ట్గా జవాన్‌తో భారీ హిట్ ని అందుకోగా మరి ఈ ఇద్దరిపై ఇంట్రెస్టింగ్ బజ్ ఒకటి వైరల్‌గా మారింది. దాదాపు 16 ఏళ్ళ కితం ఈ కాంబోలో యోగి సినిమా రాగ మళ్ళీ ఇన్నేళ్ల తర్వాత ఈ ఇద్దరు కూడా కలిసి నటించనున్నట్టుగా టాక్ వచ్చింది. దీని ప్రకారం అయితే మంచు విష్ణు భక్త కన్నప్ప చిత్రం లో ప్రభాస్ మహాశివునిగా కనిపిస్తే తన భార్య పార్వతీ దేవిగా నయనతార కనిపించనుంది అని ఇప్పుడు టాక్ చక్కర్లు కొడుతోంది. దీనితో ఈ ఇంట్రెస్టింగ్ కాంబినేషన్ మరోసారి తెరపైకి వచ్చింది. మరి దీనిపై క్లారిటీ అధికారికంగా రావడమే బాకీ.

# అవకాశం వస్తే తప్పకుండా విరాట్ కోహ్లీ పాత్ర చేస్తాను



టాలీవుడ్ యువ నటుల్లో ఒకరైన రామ్ పోతినేని తాజాగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో నటించిన భారీ పాన్ ఇండియన్ మూవీ స్కంద. ఈ మూవీ పై అందరిలో భారీ అంచనాలు ఉన్నాయి. శ్రీలీల హీరోయిన్‌గా నటించిన స్కందని శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్ పై శ్రీనివాస చిట్టూరి గ్రాండ్ లెవెల్లో నిర్మించగా ఎస్ థమన్ సంగీతం అందించారు. సెప్టెంబర్ 28న స్కంద గ్రాండ్‌గా పలు భాషల్లో రిలీజ్ కానుండడంతో టీమ్ ప్రమోషన్స్‌ని ఫుల్ స్వింగ్‌లో నిర్వహిస్తోంది. ఇక తాజాగా ఒక ఇంటర్వ్యూలో భాగంగా హీరో రామ్ మాట్లాడుతూ, తనని చూసిన వారు ఎక్కువగా విరాట్ కోహ్లీ పోలికలు మీలో ఉన్నాయి అని అంటుంటారని అన్నారు. అయితే తనకు కూడా విరాట్ బ్యాటింగ్ అంటే ఎంతో ఇష్టం అని, ఒకవేళ అన్ని కలిసి వచ్చి విరాట్ బయోపిక్ చేయాల్సి వస్తే ఆయన పాత్రలో నటించడానికి నేను రెడీ అని అన్నారు రామ్. మరి అది ఎంతవరకు సాధ్య పడుతుందో తెలియాలి అంటే దానికి కాలమే సమాధానం చెప్పాలి.

# యానిమల్ నుంచి రష్మిక లుక్ వచ్చేసింది.!

ప్రస్తుతం బాలీవుడ్ సినిమా దగ్గర భారీ అంచనాలు పెట్టుకొని రిలీజ్‌కి రాబోతున్న మరో చిత్రమే యానిమల్. దర్శకుడు సంజీవ్ రెడ్డి వంగ హిందీలో చేస్తున్న రెండో సినిమా ఇది కాగా దీనిలో యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో రణబీర్ కపూర్ అయితే నటించాడు. మరి బాలీవుడ్‌లో నెక్స్ట్ బిగ్ థింగ్ అవుతుంది అని సాలిడ్ హైప్ ఉన్న ఈ చిత్రం నుంచి మేకర్స్ ఒక ప్లానింగ్ ప్రకారం సినిమా అప్డేట్స్ ఇస్తుండగా లేటెస్ట్‌గా అయితే సినిమా హీరోయిన్ రష్మికా మందన్నా ఫస్ట్ లుక్‌ని అయితే రిలీజ్ చేశారు. మరి ఇందులో రష్మిక చీర కట్టులో చాలా సింపుల్ అండ్ హోమ్లీ లుక్స్‌లో కనిపిస్తుంది అని చెప్పాలి. దీనితో ఈ లుక్ కూడా మంచి అంచనాలు అందుకుంది. ఇక ఈ చిత్రానికి అయితే హర్ష వర్ధన్ రామేశ్వర్ సంగీతం అందించగా టి సిరీస్ భద్రకాళి పిక్చర్స్ వారు సంయుక్తంగా నిర్మాణం వహించారు. అలాగే ఈ డిసెంబర్ 1 న భారీ లెవెల్లో పాన్ ఇండియా భాషల్లో ఈ చిత్రం రిలీజ్ కాబోతుంది.




Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No: 3-88, Gosala village, Penamaluru Mandal, Krishna District 521151(AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.